


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 15-03-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 160 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# మార్పుకోసమే వచ్చా..

- అందలమెక్కాలని ఆశలేదు
- కులం కోసం పాకులాడను
- ప్రజాధనం దోచుకుంటే ఎవరినీ క్షమించ
- కొన్ని పార్టీల సిద్ధాంతాలనే విమర్శిస్తున్నా
- కానీ.. కొంతమంది నన్నే విమర్శిస్తున్నారు
- రైతులకు పవన్ వరాల జల్లు
- ఐదో ఆవిర్భావ సభలో జనసేన అధినేత పవన్



రాజమహేంద్రవరం: శ్రీకాకుళం నుంచి రాయలసీమ వరకు అంతా తనదేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఒక కులం, మతం, ప్రాంతం తరఫున తాను రాజకీయాల్లోకి రాలేదన్నారు. రాజమహేంద్రవరం నిర్వహించిన జనసేన ఐదో ఆవిర్భావ సభలో ఆయన మాట్లాడారు. 2014లో ఏం ఆశించకుండా తెదేపా, భాజపాకు మద్దతు ఇచ్చానని చెప్పారు. తాను సీఎం కుమారుడిని కానని.. తనకు రూ.వేల కోట్లు, పత్రికలు, ఛానళ్లు లేవన్నారు. తన వెనుక కుర్రాళ్లు తప్ప ఎవరు ఉన్నారని కొంతమంది అంటున్నారని.. తనను ఎన్నిరకాలుగా తిట్టినా, భయపెట్టినా చలించలేదన్నారు. మార్పు రావడానికి అవసరమైన పరిస్థితులు ఉన్నాయని.. దీనిలో తనది మంత్రసాని పాత్రేనని పవన్ వ్యాఖ్యానించారు. రుతువులు వచ్చినట్టే మార్పు కూడా వచ్చి వెళ్తుతుందన్నారు. పల్లకీ మోయడానికి తనను వాడుకున్నారని పవన్ ఆరోపించారు.

### నా కష్టాలు నీకేం తెలుసు జగన్?

వైకాపా పాలసీలను విమర్శిస్తుంటే జగన్ తనను వ్యక్తిగతంగా విమర్శిస్తున్నారని పవన్ ఆరోపించారు. రూ.వేల కోట్లు ఆస్తులు దోచానా? కులాల పేరిట మనుషుల్ని వేరు చేశామా? కుటుంబ పాలన చేశామా? ఏం చేశాను. నా కష్టాలు నీకేం తెలుసు జగన్? పేరున్నా, ఆస్తులున్నా నాకు ఆనందం లేదు. నా వ్యక్తిగత జీవితం బాగుంటే రాష్ట్రం బాగుంటుందా? దానికీ దీనికి ఏం సంబంధం? ఏం తప్పు చేశానని నన్ను వ్యక్తిగతంగా నిందిస్తున్నారు. స్టార్‌డమ్ ఉండగానే రాజకీయాల్లోకి వచ్చా. పవన్ బలం గోదావరి జిల్లాల్లోనే ఉంటుందని కొందరు అంటున్నారు. నన్ను కాపు నేతగా చూస్తున్నారా? జగన్, లోకేశ్‌పై నాకు వ్యక్తిగతంగా ఎలాంటి శత్రుత్వం లేదు అన్నారు. తరువాయి 2లో..

## నకిలీ వాగ్దానాలు చేయను

ధనవంతులకే మోదీ కొమ్ముకాస్తున్నారు

మత్స్యకారుల కోసం పత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తా

కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ



త్రిస్సూర్ (కేరళ): ప్రధాని నరేంద్రమోదీ దేశంలో ఉన్న అన్నదాతలు, మత్స్యకారులు, చిన్న వ్యాపారుల మాటలు ఏనాడూ పట్టించుకోలేదని, కేవలం ధనవంతులు, పారిశ్రామికవేత్తలైన అనిల్ అంబాని, నీరవ్ మోదీ లాంటి వారికే తరువాయి 2లో..

## ఏపీకి 17.5.. తెలంగాణకు 29 టీఎంసీలు

### కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ భేటీలో నిర్ణయం



హైదరాబాద్: జలసౌధలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ భేటీ ముగిసింది. మే నెలాఖరు వరకు ఇరు రాష్ట్రాలకు నదీ జలాల విడుదలకు సంబంధించి చర్చించేందుకు గురువారం కృష్ణా యాజమాన్య బోర్డు సమావేశమైంది. తెలంగాణకు 29, ఏపీకి 17.5 టీఎంసీల నీరు విడుదల చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఇప్పటికే ఏపీ తమకు మే తరువాయి 2లో..

## ప్రతి ఓటును తనిఖీ చేయండి

హైదరాబాద్ : ఎన్నికల తుదిసమరానికి సిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ట్విటర్ వేదికగా పార్టీ కార్యకర్తలకు, బూత్ క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు.

వైఎస్సార్‌సీపీ బూత్ లెవల్ క్యాడర్ అందరకీ.. మనం నాలుగేళ్లుగా ప్రతి అంశంలో కష్టపడ్డాం. ఈ చివరి యత్నంలో ఉత్తమ ప్రయత్నాల కోసం పోరాడేందుకు ప్రతి ఒక్క వైఎస్సార్‌సీపీ కార్యకర్త సిద్ధంగా ఉండాలి. వచ్చే రెండు రోజుల్లో ప్రతి ఓటును తనిఖీ చేయండి.

పోలింగ్ రోజు ప్రతి ఒక్కరు ఓటేసేలా చూడాలి. వచ్చే 27 రోజుల్లో మీ నుంచి మద్దతును మరింత కోరుతున్నా అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటరుగా పేరు నమోదు చేసుకోవడానికి రేపటి (శుక్రవారం)తో గడువు ముగుస్తుండటంతో పార్టీ క్యాడర్‌ను వైఎస్ జగన్ అలర్ట్ చేశారు.

చంద్రబాబు నాయుడు తరువాయి 2లో..

## విదేశీ విధానం, ఆర్థిక ప్రగతి

### జైట్లీ సుదీర్ఘ లేఖ



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ అయిదేళ్ల పాటు ఇరవై నాలుగు తరువాయి 2లో..

## వైసీపీలో చేరిన దాసరి కుమారుడు



వార్త 2వ పేజీలో..

## ఆఫ్‌లైన్‌లోనూ ఓటు దరఖాస్తుకు అవకాశం

### నేటితో గడువు ముగింపు .. గడువు పొడిగించేది లేదు

### ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి గోపాల్‌కృష్ణ ద్వివేది



అమరావతి: ఓటు హక్కు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేందుకు నేటితో గడువు ముగుస్తుందని ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి గోపాల్‌కృష్ణ ద్వివేది తెలిపారు. ఆ తర్వాత వచ్చిన దరఖాస్తులు ఎన్నికల అనంతరం పరిశీలించి ఓటర్ల జాబితాలో చేరుస్తామని వెల్లడించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు పొడిగించబోమని స్పష్టం చేశారు. ఓటు ఉందో లేదో చూసుకోవాల్సిన బాధ్యత ఓటరుపైనే ఉందన్నారు. ఎలాంటి ప్రయోజనం లేదని వ్యాఖ్యానించారు. అనేక మాధ్యమాల ద్వారా ఓటరు నమోదు, తనిఖీకి పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నామని చెప్పారు.

ఈ స్థాయిలో ఓట్లు పెరిగేందుకు ప్రజలతో పాటు అన్ని వర్గాల కృషి ఉందని వ్యాఖ్యానించారు. ఓటు నమోదు కోసం ఆన్‌లైన్‌లో సర్వర్ డౌన్ అయితే ఆఫ్‌లైన్‌లోనూ దరఖాస్తులు చేయవచ్చునని సూచించారు. బూత్ లెవెల్ అధికారి నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకూ దరఖాస్తు ఫారంలను నేరుగా సమర్పించవచ్చని తెలిపారు. ఏపీ ఓటర్ల నమోదులో వెనకబడి ఉందన్న వాదనలు సరికాదని అన్నారు. ఓటర్ల నమోదులో ఏపీ అన్ని రాష్ట్రాలతో సమాన స్థాయిలోనే ఉందని చెప్పారు. 7 నుంచి 9 శాతం వరకూ ఓటర్లు పెరిగే అవకాశముందని వ్యాక్యానించారు. 3.95 కోట్లకు ఓటర్ల సంఖ్య రాష్ట్రంలో చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని అన్నారు. జనవరి 11కు ముందు 20 లక్షల కొత్త ఓట్లు జాబితా చేర్చామని తెలిపారు. ఈ నెల 25వ తేదీ తరువాయి 2లో..

## సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో ధన ప్రవాహాన్ని నివారించాలి

### జిల్లా ఎన్నికల అధికారి కె.భాస్కర్



విశాఖపట్నం: సార్వత్రిక ఎన్నికల నిర్వహణ పనులలో భాగంగా ధన ప్రవాహాన్ని నివారించేందుకు ఇన్ కమ్ టాక్స్, పోలీస్ అధికారులు సమన్వయంతో వ్యవహరించాల్సిందిగా జిల్లా ఎన్నికల నిర్వహణ అధికారి మరియు జిల్లా కలెక్టర్ కె.బాస్కర్ సూచించారు. గురువారం సాయంత్రం కలక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యయపరిశీలకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 11వ తేదీన తొలివిడతలో భాగంగా మన రాష్ట్రంలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పటిష్టమైన చర్యలను చేపట్టవలసి వుందన్నారు. భారత ఎన్నికల సంఘం ఇప్పటికే మద్యం, నగదుకు సంబంధించిన తరువాయి 2లో..




## 33శాతం వృద్ధితో దూసుకెళ్లిన బీమారంగం

ఢిల్లీ: దేశీయ బీమా రంగం ఈ ఏడాది ఫిబ్రవరిలో 32.7 శాతం వృద్ధిని నమోదు చేసిందని, ప్రీమియం చెల్లింపులు రూ. 18,209 కోట్లకు చేరాయని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏఐ) నివేదికలో వెల్లడైంది. గత ఏడాది ఇదే నెలలో ప్రీమియం చెల్లింపులు రూ. 13,724.96 కోట్లుగా ఉన్నాయి. దేశీయంగా మార్కెట్‌లో 66.26 శాతం వాటా ఉన్న అతి పెద్ద బీమా సంస్థ అయిన లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) 42.2 శాతం వృద్ధి నమోదు చేసింది. ప్రీమియం చెల్లింపులు రూ. 12,055.81 కోట్లకు చేరినట్లు ఐఆర్‌డీఏఐ నివేదికలో తేలింది. ఎల్ఐసీ తర్వాత మార్కెట్‌లో ఎక్కువ ఆదాయం తెచ్చాయి.



## మార్పు కోసమేవచ్చా

జనం కోరుకున్న రోజు తెలంగాణలోనూ రాజకీయం చేస్తా

సీమలో నాకు బలం ఉందని విమర్శకులకు తొడగొట్టి చెప్పాలా? సీమ గొప్పతనాన్ని నేనూ చెప్పగలను. జనసేన బలం గోదావరి జిల్లాల్లోనే కాదని నేను నిరూపించాను. నా పోరాట యాత్రలో అన్ని జిల్లాల్లో బలం చూపించాం. జనం కోరుకున్న రోజున తెలంగాణలోనూ రాజకీయం చేస్తా. తెలంగాణకు జనసేన అవసరం ఉండి తీరుతుంది. జగన్‌లా బీసీల సదస్సులు అంటూ హడావుడి చేయను. జగన్ కడప ఎంపీ సీటు బీసీకి ఇవ్వగలరా? తన కుటుంబాన్ని కాదని బయటి వాళ్లకు సీట్లు ఇవ్వగలరా? కులాలను ఐక్యపరిచి రాజకీయం చేసేది జనసేన మాత్రమే. తెలంగాణలో ఆంధ్రావాళ్లను కొందరు నీచంగా చూశారు. ఏపీలోరెండు కులాల చేతిలోనే అధికారం అనే కోణంలో నేను చూడలేదు. ఏపీలోమార్పు కోసమే తప్ప .. కులానికి అధికారం కోసంకాదు నా పోరాటం అని పవన్ అన్నారు.

రైతులకు పవన్ వరాల జల్లు

జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎన్నికల శంఖారావం పూరించారు. రాజమహేంద్రవరం వేదికగా జరిగిన జనసేన ఐదో ఆవిర్భావ సభలో వరాల జల్లు కురింపించారు. జనసేన అధికారంలోకి వస్తే ఎలాంటి కార్యక్రమాలు అమలు చేయాలనుకుంటున్నామో చెప్పుకొచ్చారు. ముఖ్యంగా రైతులపై వరాల జల్లు కురిపించారు. ఎకరాకు రూ.8వేల సాయంతో పాటు 60 ఏళ్లు పైబడిన సన్న, చిన్నకారు రైతులకు రూ.5వేల పింఛను అందిస్తామని ప్రకటించారు. దీంతో పాటు వారికి ఉచితంగా సోలార్ మోటార్లు అందజేస్తామని చెప్పారు. దీంతో పాటు యువత, మహిళలకు భరోసా కల్పించారు. అధికారం చేపట్టిన తొలి ఆరునెలల్లో లక్ష ఉద్యోగాలు.. ఐదేళ్లలో 10లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమని ప్రకటించారు.

ముఖ్యమైన హామీలివే..

ముస్లింల అభ్యున్నతి కోసం సచార్ కమిషన్ సిఫార్సులను అమలుచేస్తాం.

ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలకు ఏడాదికి ఒకేసారి ఒకేసారి ఫీజు. ఆర్నెల్లలో లక్ష ఉద్యోగాలు.. ఐదేళ్లలో 10లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం. ఎవరూ లంచం అడగని వ్యవస్థ రూపకల్పన. ప్రభుత్వోద్యోగులకు సీపీఎస్ రద్దు చేస్తాం. బీసీలకు ఐదు శాతం రాజకీయ రిజర్వేషన్లు. మత్స్యకారులకు 300 రోజులు ఉపాధి కల్పన.వేటకు వెళ్లని సమయంలో రోజుకు రూ.500ఆర్థిక సహాయం. రెండేళ్ల లోపు అందరికీ సురక్షిత మంచినీటి సరఫరా చేస్తాం. అభివృద్ధికి భూములిచ్చిన రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం. స్త్రీలకు అండగా ఉండే, భద్రత కల్పించేలా కఠిన చట్టాల రూపకల్పన. మహిళలకు 33శాతం రిజర్వేషన్ల కల్పనకు కృషి. డ్వాక్రా సంఘాల మహిళలకు స్థానిక పంచాయతీ ఎన్నికల్లో ప్రాధాన్యం. ఆడపడుచులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు.

సంక్రాంతికి ఆడపడుచులకు చీరలు పంపిణీ చేస్తాం. ముస్లింలు, క్రైస్తవులు కోరుకుంటే ఏ పండుగైతే ఆ పండుగకు చీరల పంపిణీ. ళ ప్రతి మండలానికి కల్యాణ మండపం నిర్మాణం. మహిళా ఉద్యోగుల కోసం శిశు సంరక్షణ కేంద్రాలు నిర్మాణం. మహిళలకు పావలా వడ్డీకే రుణాలు

తెలంగాణ నేతలు ఏపీ ప్రజలను దూషించారు

కొద్ది మంది తెలంగాణ నేతలు ఏపీ ప్రజలను దూషించారని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ మండిపడ్డారు. కుల రాజకీయాలు చేయమని, కులాల ఐక్యత కోసం పనిచేస్తామని చెప్పారు.

ప్రతిపక్ష నేత జగన్ మాదిరిగా బీసీ సదస్సులు పెట్టనన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఇసుక మాఫియాలు రాజ్యమేలుతున్నాయని ఆరోపించారు. జన్మభూమి కమిటీల పేరుతో దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు.

ధర్మకర్తగా ఉండాల్సిన సీఎం చంద్రబాబు.. అవినీతి నేతలను వెనకేసుకొచ్చారని విమర్శించారు. లోకేష్, జగన్‌పై తనకు ఎలాంటి శత్రుత్వం లేదని, వ్యక్తిగతంగా తిట్టినా భరిస్తా.. ప్రజాధనం దోచుకుంటే ఎవరినీ క్షమించనన్నారు. ప్రజలు అడుగుతున్నది వజ్రవైడూర్యాలు కాదని, కనీస సదుపాయాలు

సీఎం పదవి పట్ల తనకు ఆసక్తి, కోరిక లేవని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రజలకు న్యాయం చేసే బాధ్యతాయుతమైన పదవిగా ముఖ్యమంత్రి పీఠాన్ని అభివర్ణించారు. పవర్ స్టార్ అనే పదమే తనకు ఎక్కలేదని.. సీఎం పదం ఎక్కడ ఎక్కుతుందని ప్రశ్నించారు. రాజకీయాల్లోకి రావాలంటే.. ఎలాంటి అర్హతలు లేకున్నా సరే, డబ్బులుంటే చాలనే దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం (మార్చి 14) సాయంత్రం రాజమండ్రిలో జరిగిన జనసేన పార్టీ 5వ ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ కీలక ప్రసంగం చేశారు.

2014లో ఏమీ ఆశించకుండానే టీడీపీ, బీజేపీకి అండగా ఉన్నానని పవన్ తెలిపారు. తెలుగు ప్రజల సుస్థిరత కోసమే వారికి మద్దతు పలికానని వెల్లడించారు. 2014లో జనసేన పార్టీని ఏర్పాటు చేసినప్పుడు ఆ సభలో తాను ఏదైనా తప్పు మాట్లాడితే దాడి చేద్దామనుకున్నారని పవన్ చెప్పారు. తాను సత్యమేవ జయతే నినాదాన్ని నమ్ముకున్నానని తెలిపారు.

నేను చూడని డబ్బు కాదు, నేను సంపాదించని కోట్లు కాదు.. నేను వదిలేసుకున్న కోట్లు కాదు. ఒకరికి అన్యాయం జరుగుతుంటే.. చూస్తు ఊరుకోలేను. వర్గీకరించి చూడలేను. నీ దగ్గర వేల కోట్లు లేవు, టీవీ ఛానళ్లు లేవు.. నీకు అండగా ఉన్న కుర్రాళ్లంతా టీనేజర్లు. నీవు ముఖ్యమంత్రి కొడుకువు అంతకన్నా కాదు. నువ్వు రాజకీయాలు నడపలేవన్నారు. కానీ, 2014లో నేను ఒక్కటే నమ్మాను. సమాజం మారాలి, వ్యవస్థ మారాలి, మార్పు రావాలి. నాలాగే మార్పు కోరుకున్న వారికి నా మాటలు అర్థం అవుతాయని నమ్మా అని పవన్ అన్నారు.

తెలంగాణ యువతకు జనసేన అండ

అభిమానుల్లో ఎవరైనా నాకు అన్నం పెడతారు.. జనసేన టీడీపీకి సపోర్ట్ చేయగానే.. బాబును అడిగి మంచి ప్రాజెక్ట్ తీసుకోండని కొంత మంది చెప్పారు. సినిమాలు చేయకుండానే డబ్బు సంపాదించవచ్చన్నారు. డబ్బు సంపాదనకు రాజకీయాలేంటి? నా అభిమానుల్లో ఎవరైనా నాకు పట్టెడన్నం పెడతారు. వచ్చేటప్పుడు ఒంటరిగా వచ్చాం.

వెళ్లేటప్పుడు ఒంటరిగా వెళ్తాం. ఇవ్వడానికే వచ్చాను.. కానీ, తీసుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదు అని పవన్ అన్నారు.

### వైసీపీలో చేరిన దాసరి కుమారుడు

హైదరాబాద్: దివంగత సినీ దర్శకుడు దాసరి నారాయణరావు కుమారుడు దాసరి అరుణ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైసీపీ సిద్ధాంతాలు, ఆశయాలు నచ్చే వైసీపీలో చేరానని ఆయన తెలిపారు. తన తండ్రి దాసరి నారాయణరావు ఉండుంటే వైసీపీ పార్టీ నుండి పోటీ చేసే వారని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశిస్తే ప్రచారానికి వెళ్తానని దాసరి అరుణ్ స్పష్టం చేశారు.

మొదటి పేజీ తరువాయి

## సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో ధన ప్రవాహాన్ని నివారించాలి

సంఘటనలకు సంబంధించి మన రాష్ట్రాన్ని అత్యంత ప్రభావిత రాష్ట్రంగా గుర్తించడం జరిగిందన్నారు. కావున ఇన్ కమ్ టాక్స్,పోలీసు, ట్రెజరీ అధికారులు అప్రమత్తంగా తాము చేపట్టవలసి వున్న ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాల్సి ఉందని ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రభావితం చేసే ప్రతి ఒక్క విషయాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్లు, స్టాటిక్ సర్వలెన్స్ టీమ్లు, మోడల్ కోడ్ టీమ్లు చేపట్టే దాడుల సమయంలో పోలీసు అధికారుల సహకారాన్ని తీసుకోవాలన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులను అవ్వడం జరుగుతుందన్నారు. స్టాటిక్ సర్వలెన్స్ టీమ్లు ముఖ్యంగా చెక్ పోస్టులవద్ద రేడియం స్టిక్కర్లను పెట్టాలని ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలన్నారు. 24/7 నిరంత పర్యవేక్షణతో టీమ్లు చక్కగా పనిచేసి ఏరోజుకారోజు రిపోర్టును అందజేయాలన్నారు. సీ.విజల్ యాప్పు డౌన్ లోడ్ చేసుకొని ఫొటోలను వీడియోలను తీసి యాప్లో పెట్టాలన్నారు. అందులో వచ్చే ఫిర్యాదులను వంద నిమిషాల్లో పరిష్క రించాల్సివుందని ఈ విషయంలో ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించ రాదన్నారు. వాహన తనిఖీలలో అధిక మొత్తంలో నగదు పట్టుబడితే ఐటి శాఖకు అప్పగించాలన్నారు. పట్టుబడిన వాహనాలలో ఉన్న వ్యక్తులను వాటికి సంబంధించిన డాక్యుమెంట్లు, ఎందునిమిత్తం తీసుకువెళుతున్న వివరాలను తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాలనుండి వచ్చి, వెళ్లే వాహనాలను తనిఖీలు చేయాలన్నారు. వీడియో సర్విలెన్స్ టీమ్లు వీడియో కెమెరామెన్ తో రాజకీయ పార్టీలు నిర్వహించే బహిరంగ సభలు, ఊరేగింపులు అక్కడ జరిగే ఖర్చును గుర్తించాలన్నారు. ఎన్నికల బరిలో పోటీ చేసే అభ్యర్థులు జాతీయ బ్యాంకులు, కో ఆపరేటివ్, పోస్టాఫీసులలో తన పేరుతో కొత్త బ్యాంకు అకౌంటును తన పేరున లేక ఎన్నికల ఏజెంట్ పేరుతో జాయింట్ అకౌంటును గాని ఓ పెన్ చేయాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థులు వద్ద అధిక నగదు, ఓటర్లను ప్రభావితం చేసే పలు రకాల వస్తువులను గుర్తిస్తే వారిపై కేసులు పెట్టాల్సివుంటుందన్నారు.

ఈ సమావేశంలో డి.సిపి అద్నాన్ నయీమ్ ఆస్మీ, ఎడిసిపిలు , పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తున్న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన ఇన్ కమ్ టాక్స్, పోలీసు, ట్రెజరీ అధికారులు పాల్గొన్నారు.

## నకిలీ వాగ్దానాలు చేయను

అనుకూలంగా వ్యవహరించారని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఇండియన్ ఫిషర్‌మెన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేరళలోని త్రిస్సూర్‌లో నిర్వహించిన నేషనల్ ఫిషర్‌మెన్ పార్లమెంట్ సమావేశంలో ఆయన మత్స్యకారులతో మాట్లాడారు. భారత్‌లోని ప్రజలు వారి భావాలను నిర్మొహమాటంగా, స్వేచ్ఛగా ప్రకటించేందుకు అవకాశం కల్పించడమే అన్నింటికన్నా ముఖ్యమైనదని ఆయన పేర్కొన్నారు. ఎక్కడో ఉన్నవారు చిన్న చిటికె వేస్తే చాలు, ప్రధానికి విషయం అంతా తెలిసిపోతుంది. ఇదే పరిస్థితి మత్స్యకారులు, చిన్న వ్యాపారులు, అన్నదాతల విషయంలో లేదు. వారు ప్రభుత్వం ముందు గట్టిగా అరవాల్సి ఉంటుంది. అప్పటికీ వింటారనే నమ్మకం లేదు. ఇది పూర్తిగా కాంగ్రెస్ పార్టీ, మోదీకి మధ్య జరుగుతున్న సమరం అని కేరళలో లోక్‌సభ ఎన్నికల ప్రచారం ప్రారంభించిన ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా నీరవ్‌ను.. నీరవ్ భాయ్ అని, అనిల్ అంబానీని.. అనిల్ భాయ్ అని, మెహుల్ ఛోక్సీని మెహుల్ భాయ్ అని ఎప్పటికీ అనను అని పరోక్షంగా ప్రధాని మోదీపై విరుచుకుపడ్డారు. బ్యాంకులకు వేల కోట్ల రూపాయలు ఎగవేసి విదేశాల్లో హాయిగా తలదాచుకుంటున్న విజయ్‌మాల్యా విషయంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందని ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీపై ధ్వజమెత్తారు. సమావేశానికి వచ్చిన మత్స్యకార సంఘాల ప్రతినిధులు వారి సమస్యలను రాహుల్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన.. ప్రధాని మోదీలా నకిలీ వాగ్దానాలు చేయనని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మత్స్యకారుల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఏదైనా చేయాలని నిర్ణయం తీసుకున్నాకే నేను మాట్లాడుతాను తప్ప వట్టి మాటలు చెప్పను అని స్పష్టం చేశారు.

## విదేశీ విధానం, ఆర్థిక ప్రగతి

గంటలు బాగా పని చేశారని కేంద్రమంత్రి అరుణ్ జైట్లీ పేర్కొన్నారు. ఆయన మరోసారి ఫేస్‌బుక్‌లో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఏ అంశాన్నైనా త్వరగా అవగాహన చేసుకోవడంతో పాటు విదేశీ విధానం, ఆర్థిక ప్రగతిలో తానేమిటో నిరూపించుకున్నారని పేర్కొన్నారు. ఏ విషయంలో అయినా స్పష్టత ఉందని, క్లిష్ట సమయాల్లో త్వరితగతిన నిర్ణయాలు తీసుకొని తానేమిటో నిరూపించుకున్నారన్నారు. విధాన నిర్ణయాలకు సంబంధించి తన టీంతో, కేంద్రమంత్రులతో, వివిధ డిపార్టుమెంట్లకు చెందిన అధికారులతో ప్రధాని మోడీ గంటల తరబడి కూర్చునేవారని పేర్కొన్నారు. అయిదేళ్ల నరేంద్ర మోడీ హయాంలో ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచిందని అరుణ్ జైట్లీ పేర్కొన్నారు. ఈ అయిదేళ్ల కాలంలో ప్రత్యక్ష లేదా పరోక్ష పన్నులు పెంచలేదన్నారు. పైగా వాటిని తగ్గించామన్నారు. ఆదాయపన్ను పరిమితిని రూ.5 లక్షలకు పెంచామని తెలిపారు. ప్రతి జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో సామాన్యులకు అందుబాటులోకి వచ్చేలా తక్కువ శ్లాబ్‌లలోకి ఎక్కువ వస్తువులను తీసుకొచ్చామని అభిప్రాయపడ్డారు. చిన్న, మధ్య తరహా వ్యాపారులకు రూ.40 లక్షల టర్నోవర్ వరకు జీఎస్టీని లేకుండా చేశామన్నారు. రూ.1.5 కోట్ల టర్నోవర్ వరకు ఒక్క శాతం జీఎస్టీ ఉందన్నారు. ఇలా జరుగుతుందని ఎవరూ ఊహించలేదు 20 నెలల్లోనే జీఎస్టీని సరళీకృతం చేశామని జైట్లీ పేర్కొన్నారు. 2014లో రోజుకు 7 కిలో మీటర్ల హైవేను నిర్మించామని, ఇప్పుడు రోజుకు 30 కిలో మీటర్లు నిర్మిస్తున్నామని తెలిపారు. అంటే ఏడాదాకి పదివేల కిలో మీటర్లు అన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద హైవే డెవలపర్ ఇండియా అన్నారు. 2014లో 38 శాతం గ్రామీణ భారతానికి శానిటేషన్ ఉంటే, ఇప్పుడు 99 శాతం ఉందని చెప్పారు. 91 శాతం గ్రామాలకు రోడ్లు నిర్మించామన్నారు. గ్రామీణ రోడ్ల పైన మూడు రెట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు.

ముద్ర యోజన ఆయుష్మాన్ భారత్ ద్వారా 50 కోట్ల మంది ప్రజలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు మేర వైద్యం అందిస్తున్నామన్నారు. ఈ పథకాన్ని 23 సెప్టెంబర్ 2018 నుంచి అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 15.27 లక్షల మందికి డబ్బులు లేకుండా వైద్యం అందిందని చెప్పారు. దేశంలోని దాదాపు ప్రతి ఇంటికి విద్యుత్ ఇచ్చామన్నారు. ప్రధానమంత్రి జన్ ధన్ యోజన కింద 35 కోట్ల మందికి బ్యాంకు అకౌంట్లు వచ్చాయన్నారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్దది అన్నారు. 2014లో 65 కమర్షియల్ ఫ్లైట్లు నడిచే 65 విమానాశ్రయాలు ఉంటే, ఇప్పుడు 101 ఉన్నాయని పేర్కొన్నారు. త్వరలో బుల్లెట్ ట్రైన్ రాబోతుందన్నారు. ప్రయాణీకులకు సౌకర్యాలు పెరిగాయన్నారు. బ్యాంకులకు ఎగవేసిన వారిపై కఠిన చర్యలకు ఐబీసీ తీసుకు వచ్చామన్నారు. ఆధార్ ద్వారా అందరికీ లబ్ధిదారులకు నేరుగా పథకాలు చేరుతున్నాయన్నారు. రైతులకు మద్దతు ధర కోసం రూ.75వేల కోట్లకు తోడు ఎంఎన్ఆర్ఈజీఏ కోసం రూ.60,000 కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రధాని మోడీ నాయకత్వం, నిర్ణయాలు, పని తీరును ఆమోదించేందుకు భారత్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

## ఏపీకి 17.5.. తెలంగాణకు 29 టీఎంసీలు

నెలాఖరు నాటికి 17 టీఎంసీల నీరు కావాలని కోరింది. అలాగే తెలంగాణ కూడా తమకు గతంలో కేటాయించిన నీరు వాడుకోలేదని, ఏపీ ఎక్కువగా వాడుకుందని గతంలోనే ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నదీ జలాలను ఇరు రాష్ట్రాలకు కేటాయింపులు చేశారు. ఈ మేరకు బోర్డు తాత్కాలిక ఛైర్మన్ ఆర్కే జైన్ నీటివిడుదలకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేశారు. దీని ప్రకారం శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయనున్నారు. ఈ భేటీలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఛైర్మన్ ఆర్కే జైన్, సభ్య కార్యదర్శి హరికేశ్ మీనా, తెలంగాణ ఈఎన్సీ మురళీధర్, ఏపీ ఈఎన్సీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

### ఆఫ్‌లైన్‌లోనూ ఓటు దరఖాస్తుకు అవకాశం

తర్వాత విడుదల చేయనున్న అనుబంధ ఓటర్ల జాబితా తర్వాత మరో 20 లక్షలకు పైగా ఓట్లు పెరిగే అవకాశముందని పేర్కొన్నారు.

ఎన్నికల కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటు

ఏపీలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేక బ ృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎన్నికల ప్రధానాధికారి తెలిపారు. 6600 ఫ్లైయింగ్ స్క్వాడ్లు, 6160 స్టాటిక్ సర్వైలెన్స్ టీంలు, 31 అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు, 46 తాత్కాలిక చెక్‌పోస్టులు, 18 మొబైల? చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. వాణిజ్య పన్నుల శాఖల ఆధ్వర్యంలో 161 బ ృందాలతో లావాదేవీలపై నిఘా పెంచినట్లు చెప్పారు. సోషల్ మీడియాపై నిఘా కోసం జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రత్యేక బ ృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు రోజుల్లో 29.91 కోట్ల నగదు, 13.57 కిలోల బంగారం, 70 వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. పోలీసుల తనిఖీల్లో 190 జిలెటిన్ స్టిక్స్, 50 కిలోల అమ్మోనియం నైట్రేట్ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

## ప్రతీ ఓటునూ తనిఖీ చేయండి

దేవుళ్లను నమ్మడు, వాళ్లను సృష్టించింది తానేనని భ్రమిస్తాడు. తన ఫొటోకు తానే మొక్కుకుంటాడు. ట్విట్టర్ వేదికగా విజయసాయి రెడ్డి చంద్రబాబుపై తీవ్ర విమర్శలు చేశారు. తనను ఇబ్బంది పెట్టేందుకే ఎన్నికలను తొలి దశలో పెట్టారని చంద్రబాబు కన్నీళ్లు కారుస్తున్నాడు. కానీ తెలంగాణ, ఏపీల్లో ఒకే రోజు పోలింగ్ జరగడమే ఆయన బాధకు అసలు కారణం. వేర్వేరు తేదీల్లో ఎన్నికలు జరిగితే 2014 మాదిరిగా తెలంగాణ నుంచి పది లక్షల మందిని రప్పించి గెలవొచ్చన్నది ప్లాన్. స్కీమ్‌లు, ఎత్తులు ఇక పనిచేయవు బాబూ.. అని విజయసాయి రెడ్డి ట్వీట్ చేశారు.

### పది విద్యార్థులకు
## పరీక్ష సామగ్రి పంపిణీ

రోలుగుంట :కుసర్లపూడి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. స్థానిక తాజా మాజీ సర్పంచ్ గండి తాతాజీ సొంత నిధులతో వీంటిని సమకూర్చారని హెచ్‌ఎం సాంబశివరావు, అప్పన రాంబాబు తెలిపారు. ఇక్కడ ఉపాధ్యాయ సిబ్బంది సమిష్టిగా పరీక్షల్లో ఉత్తీర్ణత చెందే విధంగా మేలైన విద్య అందించారని, ప్రతీ విద్యార్థి కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా తాతాజీ అన్నారు. 10/10 గ్రేడ్ పాయింట్లు సాధించి ట్రిపుల్ ఐటికి ఎంపిక కావడంతో విద్యార్థులు పోటీ పడి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఓటు హక్కు వినియోగానికి ఎల్ఇడి స్క్రీన్

### జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్



విజయనగరం : ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటర్లకు ఓటుహక్కు వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించేందుకు కలక్టరేట్ దగ్గర డిజిటల్ ఎల్ఇడి స్క్రీన్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.ఎం.హరిజవహర్‌లాల్ తెలిపారు. ప్రజలందరూ ఈ స్క్రీన్ పై డిస్‌ప్లే అవుతున్న వివరాలు తప్పనిసరిగ తిలకించి ఏప్రియల్ 11న జరగనున్న శాసన సభ, పార్లమెంట్ ఎన్నికల్లో పాల్గొని ఓటు వేయాలని పోలింగ్ శాతం పెంచాలని కోరారు. ఓటుహక్కు నమోదు కానివారు ఈ నెల 15 వ తేదీ లోగా ఓటరుగా నమోదు కావచ్చుని తెలిపారు. నాదేశ భవిష్యత్ కై ఓటు వేస్తా, ఓటరై ఉండి ఓటువేస్తేనే నిజమైన హీరో ప్రలోభావలకు లొంగవద్దు అని తెలిపారు. గర్భిణీలకు, దివ్యాంగులకు ప్రాధాన్యత మహిళలకు ప్రత్యేక కూశీవ్య లైన్ ఏర్పాటుచేస్తున్నామని తెలియజేశారు.

## ఓటరు కోసం స్వీప్ ప్రోగ్రాం



విజయనగరం : ఓటరును చైతన్యపర్చేందుకు సిస్టమెటిక్ ఓటరు ఎడ్యుకేషన్ ఎన్‌రోల్‌మెంట్ ప్రోగ్రాం (సీప్) కార్యక్రమం ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.ఎం.హరిజవహర్‌లాల్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గురువారం స్థానిక వై జంక్షన్ నుంచి సంతకాల వంతెన వరకు ఉన్న రైల్వే ట్రాక్‌కు ఇరువైపుల అటవీ, రైల్వే శాఖల సమన్వయంతో మొక్కలు నాలే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలు సద్వినియోగ చేసుకుని ఎన్నికల్లో 90 శాతం పోలింగ్ లక్ష్యంగా టి.-90 పై కూడా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వినియోగించారు.

## టీడీపీ గెలుపునకు అందరూ కష్టపడాలి




మాట్లాడుతున్న మండల టీడీపీ అధ్యక్షులు వెంకటరమణ

నాతవరం : ఏప్రిల్‌లో జరగబోయే ఎన్నికల్లో టీడీపీ గెలుపునకు నాయకులు, కార్య కర్తలు కష్టపడాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకట రమణ కోరారు. గురువారం నాతవరం మండలం మర్రి పాలెం గ్రామంలో మండల తెలుగు దేశం పార్టీ విస్తృత స్థాయి సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లా డుతూ 2019లో ఎన్ని కల్లో తెలుగు దేశం పార్టీ గెలిపించు కోవడం మన ఆంధ్ర ప్రదేశ్‌కి ఎంతో ముఖ్యమని, కావున ప్రతి ఒక్కరు సైనికుల్లా కష్టపడి టీడీపీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి శింగంపల్లి సన్యాసి దేముడు, జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, తాండవ ప్రాజెక్టు చైర్మన్ పారుపల్లి కొండ బాబు, ఆసుపత్రి కమిటీ చైర్మన్ అప్పారావు, నాయకులు నేతల విజయ్ కుమార్, మండల టిడిపి యూత్ ప్రధాన కార్యదర్శి శెట్టి లోవ, మండల గ్రామ సీనియర్ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## ఓట్ల నమోదుకు సర్వర్‌లు మొరాయింపు



అనకాపల్లి : ఓట్లు నమోదు చేసుకోవడానికి వెళ్లిన వారికి నిరాశ ఎదురౌతుందని వైఎస్సార్ సిపి పార్టీ నాయకులు ఆళ్ల నాగేశ్వరరావు, సూరిశెట్టి రమణఅప్పారావు, జాజుల రమేష్, పాలమరశెట్టి మురళి, కొణతాల సత్య నారా యణ, గంటా సముద్రాలు, తదితరులు మాట్లా డుతూ ఎన్నికల అధికార్లు ఓట్లు నమోదుకు శుక్రవారం వరకు గడువు ఇచ్చారని చెప్పారు. కానీ సర్వర్లు పనిచేయకపోవడం వలన నమోదుకు వెళ్లిన వారు ఇబ్బందులకు గురౌతున్నారని చెబుతున్నారు.

సర్వర్లు పనిచేయక పోతే కొత్త ఓట్లు ఎలా నమోదవుతాయని ప్రశ్నించారు.

దీనిపై అధికార్లు వెంటనే చర్యలు తీసుకుని 20వ తేదీ వరకు సమయం పెంచాలని వారు డిమాండ్ చేశా.

## ఘనంగా బాలుర పాఠశాల ఫేర్‌వెల్



కొయ్యూరు : మండల కేంద్రంలోని కొయ్యూరు గిరిజన ఆశ్రమపాఠశాల బాలురో1లో గురువారం జరిగిన 10వ తరగతి ఫేర్‌వెల్ పార్టీ ఘనంగా సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన అడ్వాన్స్‌డ్ యోగా భంగిమలు అతిథులను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల నృత్యాలు చేశారు. హెచ్‌ఎం దేవేశ్వరరావు, వార్డెన్ చంద్రుకృష్ణ, ఉపాధ్యాయులు దట్టెం ప్రసాద్, సీదరి సన్యాసిరావు తదితరులు విందు అందించారు. ఈ సందర్భంగా సమావేశంలో వక్తలు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా డిగ్రీ పరిక్షలు



అరకులోయః ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పరిక్షలు మొదలై రెండో రోజు ప్రశాంతంగా జరుగుతున్నాయి. దండకారణ్య డిగ్రీ కళాశాల నుండి అధిక సంఖ్యలో విధ్యార్ధులు పరీక్షలు రాస్తున్నారు. సమయం తక్కువ కావడంతో విధ్యార్ధులు అధిక సమయం కేటాయించాలని అంటున్నారు.

# పోడు పట్టాలు ఇప్పించండి

అరకులోయః స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన నిరసన ర్యాలీ కార్యక్రమంలో అరకులోయ మండల గిరిజనులు పాల్గొని తమకు పోడు పట్టాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. పూర్వం నుండి పోడు భూముల మీద ఆధార పడి వ్యవసాయం చేస్తున్న ప్రభుత్వం గుర్తించకుండ గిరిజనులకు పట్టాలు ఇవ్వక పోవడం చాల బాద కర విషయం అని అరకులోయ సి.పి.ఎం నాయకులు ఉమమహేష్ కె.రామరావు ఆద్వర్యంలో స్తానీక అరకు లోయ తహసీల్దార్ కార్యాలయంలో మండల గిరిజనులుతో బారి ఆందోళన చేశారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణ



సాగర్‌నగర్ః స్థానిక రెల్లివీదిలోని నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కంపూటర్ ఇంజనీరింగ్ ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆద్వర్యంలో పాఠశాల విద్యార్ధులకు కంప్యూటర్ శిక్షణ మరియు ప్రత్యేక వైద్య శిభిరం గురువారం గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ విద్యార్ధులు పాఠశాలలను దత్తతకు స్వీకరించి పాఠశాలలో కంప్యూటర్ పట్ల అవగాహన కలిగించడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా మానవ సంబంధాల ప్రాధాన్యతను అర్దం చేసుకోవాలన్నారు.ఏ రంగంలో ఉన్నా సమాజం పట్ల బాద్యాతను మరవకూడదన్నారు.

కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్ వైద్య బృందం ఆద్వర్యంలో 100 పాఠశాల విద్యార్ధులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను సహితం ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ అధిపతి ప్రొఫెసర్ కె.తమ్మిరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.ఝాన్సీరాణి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ జి.వీరేశ్వరస్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్.వి.జి.రెడ్డి ,100 మందికి పైగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.ఈ శిభిరాన్ని ఈ నెల 17వ తేదీ వరకు కొనసాగిస్థామని తెలిపారు.

# ఓటరు నమొదు కార్యక్రమం



మధురవాడ : పీఎంపాలెం 4వార్డ్ డబుల్ రోడ్డు భేతనిస్కూల్ సమీపంలో ఓటరు నమొదు కార్యక్రమం నిర్వహించారు, గతవారం కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి వైకాపలో చేరిన పోతిన ఎల్లాజి ఆద్వర్యంలో గత కొంత కాలంగా ఓట్ల గల్లంతు పై ఆందోళన చెందుతున్న వారికోసం ప్రత్యేకంగా ఓటరు నమొదు కార్యక్రమం అలాగే 18 ఏళ్ళ దాటినా యువతకు ఓటర్ల నమోదు నిర్వహించామన్నారు, ఉదయం నుండి సాయంత్రం వరకు సుమారు రెండు వందల వరకు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# గణంగా ఎల్లమ్మ జాతర



భీమునిపట్నం : భీమిలి రెల్లివీది లో వున్నవున్న శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ జాతర ఘణంగా నిర్వహించారు. బుదవారం తోల్లెల ఉత్సవం గణంగా జరిగింది.

గురువారం ఉదయం అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి ని దర్శించు కోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త పి.వెంకట జగన్నాదం, కార్యనిర్వాహకులు వెరుపండ. శేఖర్, కార్యవర్గ సభ్యులు వెరుపండ.ఆనంద్, వెరుపండ సత్యనారాయణ మూర్తి (కుమార్) అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

# సందడిగా ఎన్నికల వాతావరణం

డాబాగార్డెన్స్ః భారతీయ జనతా పార్టీ పార్లమెంట్, శాసనసభ అభ్యర్థుల ఆశావహులతో బీజేపీ నగర కార్యాలయం సందడిగా ఎన్నికల వాతావరణం కనబడుతుంది. విశాఖ పార్లమెంట్ మరియు విశాఖ తూర్పు, పశ్చిమ, ఉత్తర, దక్షిణ, భీమిలి, పెందుర్తి, గాజువాక శాసనసభకు సంబంధించి అభ్యర్థుల నుండి దరఖాస్తులను బీజేపీ నగర అధ్యక్షులు వీ నాగేంద్ర స్వీకరించి తదనంతరం బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి అభ్యర్థుల అభ్యర్థిత్వాన్ని పరిశీలనకు పంపడం జరుగుతుంది. అభ్యర్థుల అభ్యర్థిత్వం బీజేపీ కేంద్ర ఎలక్షన్ కమిటీ పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది అన్నారు. బీజేపీ శాసనసభ సీట్లకై పార్టీలో నాయకులు మరియు వివిధ వర్గాల నుండి అధిక సంఖ్యలో దరఖాస్తులు అందుతున్నాయి అని అన్నారు.

# శాంతకుమారి దాదాపు టికెట్ ఖరారు



విశాఖపట్నంః నియోజక వర్గంలో ప్రజాబలం ప్రజల అభిమానం అండ దండతో అక్కడ ఎం.ఎల్.ఎ పోటీ చెయ్యండి గెలిపించే సత్తా మాకుందని నియోజక వర్గం ప్రజలు అంటుంటే ప్రజాసేవ చెయ్యాలని అడుగు పెట్టినా అరకులోయ నియోజక వర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాచిపెంట శాంతకుమారి కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి కన్న తల్లికి సేవ చేసినట్టే పార్టిలో కుడా పని చేస్తానాని ఆమె గురువారం అన్నారు. అలాగే పార్టీ తమను ఎం.ఎల్.ఎ టికెట్ ఇస్తే ప్రజల కోసం పని చేస్తూ పార్టీకి నా జీవితం అంకితం చేస్తాను అన్నారు. అలాగే అధిష్టానం కుడా తనకే మొగ్గు చూపిస్తుంది అని కార్యకర్తలు అంటున్నారు. దాదాపు టికెట్ తనకే ఖరారు.

# బహుళ నైపుణ్యాలు అవసరం

## వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఏ.యూ.ః మారుతున్న సాంకేతిక ప్రపంచంలో విద్యార్థులు బహుళ నైపుణ్యాలు కలిగి ఉండాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో గురువారం ఇనుస్ట్రుమెంటేషన్ విభాగం నిర్వహించిన విభాగ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రతిష్టాత్మక విశ్వ విద్యా లయంలో విద్యను అభ్య శించడం ఎంతో గర్వకారణ మన్నారు. అధ్యాపకుల మార్గదర్శ కంలో విద్యార్థులు పూర్తిస్థాయిలో సాంకేతిక జ్ఞానాన్ని అందిపుచ్చు కోవాలన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించే వేదికగా ఇటువంటి కార్యక్రమాలు నిలుస్తాయన్నారు. విద్యతో పాటు కళా రంగంలో విద్యార్థులు ప్రతిభ సాధించాల న్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య వై.శ్రీనివాస రావు, ఆచార్య డి.వి రామకోటి రెడ్డి, విభాగ ఆచార్యులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు వీసీ నాగేశ్వర రావు ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు.

# ప్రమాదం అంచున ట్రాన్స్ఫార్మర్



మధురవాడ : మధురవాడ 4వార్డ్ ఆర్ హెచ్ కోలని వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వైర్లుకు ప్లాస్టిక్ కవచం లేకుండ నిర్లక్ష్యంగ వదిలేసారు, దీని కారణంగా అక్కడ తిరుగాడువారు ఏమాత్రం ఎమరు పాటుగున్న ఊహించని ప్రమాదం జరిగే అవకాశం కొట్టొచ్చినట్లు కనబడుతున్నది, కాని ఎపిట్రాన్స్కో అధికారులకు కాని,సిబ్బందికి కానికనబడలేదా అని స్తానికులు ప్రశ్నిస్తున్నారు, ఏమైనా జరగ రాని ప్రమాదం జరిగితే ఎవరు దానిభాద్యులని తమ ఆవేదనను వ్యక్తంచేస్తున్నారు, ఇప్పటికైనా ట్రాన్స్కో అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



*16 వార్డ్ పరిధిలో గల శివాజిపాలెం వినాయకుని గుడి వద్ద నుంచి రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమంలో భాగంగా నవరత్నాలు ప్రచార కార్యక్రమంలో మన తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త శ్రీనివాస్ వంశీకృష్ణ పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ను కలసి నవరత్నాలు కరపత్రాలను అందజేస్తూ, ఒక అవకాశం ఎమ్మెల్యేగా ఇవ్వాలని కోరారు. వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు పూర్తిగా లబ్ది కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...*

# చేపలుప్పాడలో రావాలి జగన్ కావాలి అవంతి



భీమునిపట్నం : వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా లక్ష్మివారం ఉదయం భీమిలి మండలం చేపలుప్పాడ లో భీమిలి వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త రావాలి జగన్ కావాలి అవంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.అవంతి కి అక్కడ ప్రజలు ఘణ స్వాగతం పలికారు.టిడిపి కి చెందిన గరికిన.ఎల్లాజి సుమారు 170 మంది తో వైసిపి లో జాయిన్ అయ్యారు వారికి పార్టీ కండువా వేసి ముత్తంశెట్టి.శ్రీనివాసరావు వారిని పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దాట్ల పెదబాబు, వెంపాడ.శ్రీనివాసరెడ్డి చెన్నా.దాసు, భీమిలి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లూరి.పైడప్పడు మరియు దాట్ల.పెదబాబు దౌలపల్లి.కొండబాబు, ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సాహిత్యం, సంస్కృతులు పరస్పర ఆధారితాలు



ఏ.యూ : సాహిత్యం, సంస్కృతులు పరస్పర ఆధారితాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. బుధవారం ఉదయం ఏయూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసెంబ్లీ మందిరం లో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఇంటర్‌డిసిప్లేనరీ స్టడీస్ ఆఫ్ లిటరేచర్ అండ్ కల్చర్'ను ఆయన ప్రరంభించారు.అనంతరం సదస్సు ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ నాగేశ్వర రావు మాట్లాడుతూ సాహిత్యం ఆయా ప్రాంతాల సంస్కృతులను తెలియజేస్తుందన్నారు.

వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు మాట్లాడుతూ ప్రజల జ్ఞానమే దేశ సంపదగా నిలుస్తుందన్నారు.విభిన్న భాషలు, మతాలు, సంస్కృతులు మన దేశ సొంతమన్నారు. ఇంతటి వైవిధ్యత ఉన్నప్పటికీ దేశం ఐక్యంగా నిలుస్తోందన్నారు.

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు మాట్లాడుతూ అభివృద్ధి సంస్కృతిలో భాగమేనన్నారు.భాష సంస్కృతితో అనుసంధానితమైనదన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ఆంగ్లం వేగంగా వ్యాపిస్తోందన్నారు. భాష దేశాలను కలిపుతోందన్నారు. భాష విశ్వజనీయమైనదన్నారు. ఆంగ్ల భాష విభాగాధిపతి ఆచార్య పెదరాజు మాట్లాడుతూ సాహిత్యం సమాజాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. అదే విధంగా సాహిత్యానికి అవసరమైన మూలాలను సమాజం అందిస్తుందన్నారు.

సదస్సు సంచాలకులు ఆచార్య పి.రాజేంద్ర కర్మాకర్ సదస్సు ప్రాధాన్యతను వివరించారు. సదస్సుకు ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, పరిశోధకులు, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రతినిధులు పాల్గొన్నారు. శ్రీలంకకు చెందిన మహిమ్ మెండిస్ కీలకోపన్యాసం చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలను కార్మిక శాఖ పరిధిలో తీసుకురావాలి



డాబాగార్డెన్స్: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలను కార్మిక చట్టం పరిధిలోకి తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్ సూర్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం వీ జే ఎఫ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సేవకులుగా పని చేయాలని, అధికార రాజకీయ పక్షానికి అనుకూలంగా పని చేస్తూ ఉద్యోగుల హక్కులను, ప్రయోజనాలను హరించే విధంగా ఉద్యోగ సంఘ నాయకులు ప్రవర్తించకూడదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఉచిత క్యాష్ లెస్ వైద్య సహాయం అందిస్తామని వారి జితాల్లో 40 శాతం సొమ్మును మినహాయిస్తూ ప్రభుత్వం వచ్చిన 60 శాతం వాటాను విడుదల చేయకుండా చేసిందన్నారు. దీంతో కార్పొరేట్ ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రస్తుతం ఉద్యోగులకు ఎటువంటి వైద్య సహాయం అందడం లేదన్నారు. ఇంతే కాకుండా కార్పొరేట్ ఆస్పత్రులకు ప్రభుత్వం 600 కోట్లు బకాయిలు చెల్లించడం లేదన్నారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు బి చిన్న బాబు శ్రీనివాస్ ఆర్ బాబురావులు విశాఖ వచ్చిన సందర్భంగా కె.ఆర్ సూర్యనారాయణకె ఆర్ సూర్యనారాయణ ను పుష్పగుచ్ఛాలతో అభినందించారు. అనంతరం ఉద్యోగ సంఘాలు ఉద్యోగుల సమస్యల పై దృష్టిని కేంద్రీకరించి, రాజకీయాలను తగ్గించాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఉద్యోగ సంఘ నాయకులు కొండపల్లి శ్రీనివాసరావు, నరసింహం, కోటేశ్వరరావు, ఎన్వి రమణ,పాల్గొన్నారు.

# అనిట్స్‌లో రేడియన్ 2కె19 సాంకేతిక సదస్సు



భీమునిపట్నం : సంగీవలస అనిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఐటీ విభాగంలోని కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా మరియు హీలి యోస్ ఆద్వర్యంలో రేడియన్ 2కె19 సాంకేతిక సదస్సు గురు వారం ప్రారంభిచారు జరిగింది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకి ముఖ్య అతిధులుగా ఏయు రిజిస్ట్రార్ ఆచార్య కందుల నిరంజన్ జ్యోతి ప్రజ్వలన చేశారు . అలానే ముఖ్య అతిధుల చేతుల మీదుగా సావ నీర్ విడుదల చేశారు.ముందుగా ఐటీ విభాగాధిపతి ఆచార్య సురేష్ చిట్టినేని మాట్లాడుతూ ఐటీ డిపార్ట్‌మెంట్లో ఫ్యాకల్టీ మరియు స్టూడెంట్స్ సంయుక్తంగా సాధించిన ఫలితాలను వివరించారు. కేవలం మార్కులు

సాదించడానికి మే కాకుండా ఆచరణాత్మకంగా ఉపయోగ పడేందుకు పాఠ్యాంశ ములతొ పాటుగ పోటితత్వం పెంపొంధిచటానికి ఇలాంటి కార్యక్రమాలు ఏంతో దోహద పడతాయని అన్నారు. మహిళలు ప్రస్తుతకాలంలో వ్యవస్థాపకులుగా ప్రతిభ కనబరుస్తున్నారు. ప్రభుత్వం విద్యార్ధినులకు ఇస్తున్న ప్రొత్సాహ కాలను అందిపుచ్చుకొని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని సూచించారు. సాంకేతిక విజ్ఞానంతో పాటుగా విద్యార్థులు సమిష్టిగా కలిసి పని చేసే విదానాన్ని అలవరుచుకోవాలని అన్నారు. విలువలుతో కూడిన విద్య, సాంకెతిక నైపుణ్యాలను వివిధ రంగాలలో కనపరచాలని, బహుళ విభాగాలతో కూడిన ఐటి విద్యను సమాజ శ్రెయస్సు కొరకు ఉపయోగపడేల తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆచార్య కందుల నిరంజన్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య టి సుబ్రమణ్యం, స్టూడెంట్ కొర్డినేటర్ సాహిత్య తదితరులు పాల్గొన్నారు.


**రక్షణ మంత్రిత్వ శాఖ**

**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**

**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/పిఐ/18-19/097**

1. ఎన్‌డి(వి) వద్ద సిఎస్ఎఫ్ఓ విభాగపు విజయనగర్ గేటు మరియు కాకతీయ గేటు వద్ద యాక్సెస్ కంట్రోల్ కొరకు 15 నెం.లు బూమ్ బ్యారియర్లు కల్పన మరియు ఇన్‌స్టాలేషన్ కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: WWW.DEFPROC.GOV.IN నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 43,800/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 23 మార్చి 19 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0242/1819** **డిజిఎమ్ (ఆర్‌పి)**

# విజయభాను

## సంపాదకీయం

## పతనానికి చేరువలో ఐఎస్

ప్రపంచాన్ని దాదాపు ఐదేండ్ల పాటు కలవరపెట్టిన ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్) పతనానికి చేరువ లో ఉన్నది. యూఫ్రేట్ నదీతీర ప్రాంతంలో, సిరియా తూర్పుభాగాన దాదాపు అర చదరపు కిలోమీటర్ వైశాల్యంలో ఇంకా కొందరు ఉగ్రవాదులు మిగిలి ఉన్నారు. బాఘౌజ్ అనే గ్రామాన్ని స్థావ రం చేసుకొని ఐఎస్ ఉగ్రవాదులు చివరిదశ ఆత్మరక్షణ పోరాటం చేస్తున్నారు. వీరిని చుట్టుముట్టిన కుర్దు సైనికులు దాడుల ద్వారా భయభ్రాంతులను చేస్తూ, మధ్యలో తెరిపి ఇస్తూ, లొంగిపోవడానికి అవకాశం కల్పిస్తున్నట్టు తాజా వార్తల వల్ల తెలుస్తున్నది. వేలాదిమంది సాధారణ పౌరులు ఈ ప్రాంతాన్ని విడిచిపెట్టారు. ఉగ్రవాదులతో పాటు ఇంకా కొందరు పౌరులు మిగిలి ఉన్నారు. ఐఎస్ పోరాటంలో పాల్గొనడానికని వచ్చి ఉగ్రవాదులను వివాహమాడిన మహిళలు, వారి పిల్లలు కూడా భారీ సంఖ్యలో ఉన్నారు. బాఘౌజ్‌ను వశం చేసుకుంటే, ఇక ఉగ్రవాదులు చెప్పుకుంటున్న ఇస్లామిక్ ఖలీఫేట్ పూర్తిగా అంతమైనట్టే. అయితే ఇస్లామిక్ స్టేట్ అంతరించినంత మాత్రాన సమస్యలు తీరలేదు. ఐఎస్ ఉగ్రవా దం అవతరించడానికి దారితీసిన పరిస్థితులు ఇంకా ఉన్నాయి. దీంతో ఐఎస్ ఉగ్రవాదులు లొంగిపోయిన నేపథ్యంలో కొన్ని కొత్త సమస్యలు తలెత్తుతున్నాయి. వాటిని జాగ్రత్తగా పరిష్కరించుకోవలసి ఉన్నది. ఐఎస్ అవతరించడం, ప్రపంచదేశాలు దానిపై యుద్ధానికి దిగడం మొదలైన తర్వాత అనేక మంది ఉగ్రవాదులు మరణించారు. వేలాది మంది ఉగ్రవాదులు పట్టుబడ్డారు. ఇప్పుడు తుదిదశ పోరులో అనేకమంది మహిళలు బయటికి వస్తున్నారు. గత మూడురోజులుగా రోజుకు మూడు నాలుగు వేలమంది లొంగిపోతున్నారు.

వేలాదిమంది ఉగ్రవాదులు పట్టుబడటం, మరణించడం నిజమే. కానీ ఇంకా అనేకమంది ఉగ్రవాదుల జాడ తెలువడం లేదు. వీరంతా ఇతర దేశాల్లో చెల్లాచెదురుగా కూడా ఉండవచ్చు. ఆఫ్ఘనిస్థాన్, యెమెన్, నైజీరియా మొదలైన దేశాలలో వీరి ఉనికి స్పష్టంగా కనబడుతున్నది. ఎక్కడ రాజకీయ అనిశ్చితి ఉంటే దానిని ఉపయోగించుకోవడానికి ఉగ్రవాదులు ఎత్తుగడలు వేస్తున్నారు. ఐఎస్ నాయకుడు అబు బాకర్ అల్-బాగ్దాది మరణించాడా, బతికే ఉంటే ఎక్కడ ఉన్నాడనేది తెలువదు. ఐఎస్ పతనం ఉగ్రవాద కార్యకలాపాలను పెంచేదిగా ఉండకూడదు.

వీరిలో ఎక్కువగా మహిళలు. వారితోపాటు పిల్లలు కూడా ఉన్నారు. ఈ పట్టుబడిన లేదా లొంగిపోయినవా రంతా 40కి పైగా దేశాలనుంచి వచ్చినవారు. బందీలుగా ఉన్నప్పటికీ వీరు కరడుగట్టిన భావజాలంతో ఉన్నారు. వీరిని ఆయా దేశాలు స్వీకరించడానికి సిద్ధంగా లేవు. యూరప్ దేశాలు కూడా వీరిని స్వీకరించడానికి నిరాకరిస్తున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో వీరిపై విచారణ జరిపి శిక్షించడం అంత సులభం కాదు. మహిళలు పిల్ల ల విషయం కూడా సమస్యగానే ఉన్నది. ఆ తల్లుల పెంపకంలో పిల్లలు కూడా కరడుగట్టిన మతవాద భావజాలం పొందవచ్చు. దీర్ఘకాలికం గా వీరిని భరించేదెవరనే చర్చ ఇప్పటికే మొదలైంది. ఇస్లామిక్ స్టేట్ పతనమైనా, ఉగ్రవాద ప్రభావం తగ్గలేదు. ఐఎస్ అనేది స్వాభావికంగా ఉగ్రవాద సంస్థ. మొదటిదశలో నిద్రాణ బృందాలను ఏర్పాటుచేసుకొని అనేక విధ్వంసాలకు, మారణ హోమాలకు పాల్పడింది. ఇరాక్, సిరి యా దేశాలలో విస్తరించి ఖలిఫేట్ ప్రకటించుకున్నది. వసూళ్లకు పాల్పడుతూ పోటీ ప్రభుత్వా న్ని నడిపి ప్రపంచాన్ని సవాల్ చేసింది. మళ్లా ఇరాక్‌లో భూ భాగం కోల్పోగానే ఆయా ప్రాంతంలో ఉగ్రవాద బృందాలకు స్వేచ్ఛా కార్యకలాపా లు సాగించుకోమని ఆదేశాలిచ్చింది. ఇప్పుడు ఆయా ముఠాలు అపహరణలకు, విధ్వంసాలకు పాల్పడుతున్నాయి. ఇప్పుడు సిరియాలో కూడా అదే పరిస్థితి ఏర్పడవచ్చు. వేలాదిమంది ఉగ్రవాదులు పట్టుబడటం, మరణించడం నిజమే. కానీ ఇంకా అనేకమంది ఉగ్రవాదుల జాడ తెలువ డం లేదు. వీరంతా ఇతర దేశాల్లో చెల్లాచెదురుగా కూడా ఉండవచ్చు. ఆఫ్ఘనిస్థాన్, యెమెన్, నైజీరియా మొదలైన దేశాలలో వీరి ఉనికి స్పష్టంగా కనబడుతున్నది.

ఎక్కడ రాజకీయ అనిశ్చితి ఉంటే దానిని ఉపయోగించుకోవడానికి ఉగ్రవాదులు ఎత్తుగడలు వేస్తున్నారు. ఐఎస్ నాయకుడు అబు బాకర్ అల్-బాగ్దాది మరణించాడా, బతికే ఉంటే ఎక్కడ ఉన్నాడనేది తెలువదు. ఐఎస్ పతనం ఉగ్రవాద కార్యకలాపాలను పెంచేదిగా ఉండకూడదు. ఐఎస్‌ను అంతమొందించడంలో చూపిన ఆసక్తి, ఉగ్రవాదాన్ని మొత్తంగా అంతం చేయడంలో చూపాలె. ఉగ్రవాదం అల్‌కాయిదాగా, ఆ తర్వాత ఐఎస్‌గా రూపాంతరం చెందడం యథాలాపంగా జరుగలేదు. పశ్చిమాసియాలో ప్రాబల్యం కోసం సాగిన ప్రచ్ఛన్న పోరాటం ఫలితం ఇది. సిరియాలో పాలకవ్యవస్థను మార్చాలనే అగ్రరాజ్య ప్రయత్నాలు మొదలైన తర్వాత మూడు లక్షల మందికిపైగా మరణించారు. దాదాపు డెబ్బయి లక్షల మంది నిర్వాసితులయ్యారు.

## ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం అన్ని చర్యలు చేపడుతుంది



పెదగంట్యాడ : అధికారులు, ఉద్యోగులు ఐక్యంగా ఉండి, విధులు నిర్వహించటం వలనే ప్లాంట్ ప్రగతి పథంలో పయని స్తుందని ఆర్ఎస్ అండ్ ఆర్ఎస్ విభాగాధిపతి వివి రవణారావు అన్నారు. విభాగంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్లాంట్‌కు అత్యంత కీలక విభాగం ఆర్ఎస్ అండ్ ఆర్ఎస్ అని ఉద్యోగులు అనునిత్యం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తు న్నారన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యంఅన్ని చర్యలు చేపడుతుందన్నారు. ప్రతి ఉద్యోగి ప్లాంట్ అభివృద్ధికి శ్రమించాలని, ఉద్యోగి సంక్షేమానికి యాజ మాన్యం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా పూర్వ విభాగాధిపతి పిపి నర్సరాజును సత్కరించి ప్లాంట్ పైలాన్‌ను బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో డీజీఎం జయకుమార్, అధికారులు ఆర్ సత్యనారాయణ, ఎస్ఎల్ఎన్ రావు, టిపి ప్రసాద్‌బాబు, జెకె శర్మ, భాషా, యు వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాద్, యల్లాజీరావు, రవికుమార్, కెవిస్ మూర్తి, సూర్య నారాయణ, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి రాజశేఖర్‌కు
## విశాఖ కాంగ్రెస్ ఎంపీ టిక్కెట్ కేటాయించాలి



విశాఖపట్నం : పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన విశాఖపట్నం ఎంపీ టిక్కెట్‌ను అన్ని అర్హతలున్న మంత్రి రాజశేఖర్‌కు కేటాయించాలని ఐఎన్‌టీయూసీ ఏఐసీసీకి విజ్ఞప్తి చేసింది. కాంగ్రెస్ పార్టీయే ఊపిరిగా పనిచేస్తూ ఐఎన్‌టీయూసి బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి రాజశేఖర్ విశాఖ నుండి ఎంపీగా పోటీ చేస్తే నునాయాశంగా విజయం సాధిస్తారని పేర్కొంది. రాజశేఖర్‌కు టిక్కెట్ ఇస్తే విశాఖపట్నం లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని అన్ని వర్గాల వారి నుండి అపూర్వమైన మద్దతు లభించడం ఖాయమని తెలిపింది. ఈ కార్యక్రమంలో...

మోహన్‌కుమార్, నాగభూషణ్, రామ చంద్రరావు, గంధం వెంకటరావు, బి.ఎల్.రెడ్డి, ఎం.కె.కొండ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన విజయవంతం చేయండి



విశాఖపట్నంః ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ పర్యటన విజయవంతం చేయాలని నగర ప్రధాన కార్యదర్శి చోడే వెంకటపట్టాభిరామ్ తెలిపారు. గురువారం సాయంత్రం ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం నుంచి వెలగపూడి రామకృష్ణ బాబు పోటీ చేయనున్నట్లు తెలిపారు. అత్యధిక మెజార్టీతో ప్రజల ఆయన గెలుపునకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెలగపూడి తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి ప్రచారం ద్వారా నిర్వహించారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధికి ఎంతగా కృషి చేస్తున్నారో అందరికీ తెలిసిన విషయమేనని, రాష్ట్ర విభజన అనంతరం తెలుగుదేశానికి జరిగిన అన్యాయం తెలిసిందేనని, మోడీ అన్యాయాన్ని అందరూ నిరసించి ఓటు ద్వారా తెలుగుదేశాన్ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు ముఖ్య నాయకులు బైరెడ్డి పోతనరెడ్డి కార్యక్రమంలో మహిళా నాయకులు రాజ్యలక్ష్మి, కె. జ్యోతి, వార్డు నాయకులు శివారెడ్డి, నరేషు, వాసు, నరేంద్ర, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐటిలో పోటీతత్వం..సమిష్టత అవసరం

విజయనగరం : సాంకేతిక విప్లవం పెనుమార్పులు తీసుకువస్తున్నాదని మహిళలు కూడా వ్యవస్థాపకులుగా ప్రతిభ కనబరుస్తున్నారని ఏ.యు రిజిస్ట్రార్ ఆచార్య కందుల నిరంజన్ అన్నారు.

కందివలస ఆనిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఐటి. విభాగంవలో కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా మరియు హీలియోస్ ఆధ్వర్యంలో గురువారం ‘‘రేడియన్ 2 కె 19(( సాంకేతిక సదస్సు ప్రారంభమైంది రెండు రోజులు జరిగే ఈ సదస్సులో ఈ రోజు ప్రారంభోతంసవ కార్యక్రమంలో జ్యోతిప్రజ్వలనం చేసి సావనీర్‌ను ఆచార్య నిరంజన్ విడుదల చేశారు.

అనంతరం జరిగిన మొదటిరోజు సదస్సులో ఆయన మాట్లాడుతూప్రభుత్వం విద్యారుర్థలకు ఇస్తున్న ప్రోత్సాహకాలు అందిపుచ్చుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కాంక్షించారు.

సాంకేతి విజ్ఞానంతో పాటు విద్యార్థులు సమిష్టిగా పనిచేసే దృక్ఫదాన్ని అలవర్చు కోవాలన్నారు. విలువలతో కూడిన విద్య, సాంకేతిక నైపుణ్యం బహుళ విభాగాలతో కూడిన ఐటి విద్య సమాజశ్రేయస్సుకు ఉపయోగపడేలా నైపుణ్యత పెంచుకోవాలని అభిలా షించారు.

## ఎన్నికల సజావుగా నిర్వహణకు కృషి చేయాలి

ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోవిందరావు



నర్సీపట్నం : వచ్చే సార్వత్రిక ఎన్నికలను సక్రమంగా సజావుగా ఎన్నికలను సక్రమంగా సజావుగా నిష్పక్షపాతంగా జరిపేందుకు ప్రభుత్వ అధికారులు అందరూ కృషి చేయాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నర్సీపట్నం ఆర్డీవో ఆర్.గోవిందరావు పిలుపునిచ్చారు. గురువారం సబ్ కలెక్టర్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీలు సెక్టర్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గంలో 262 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. ఎన్నికల కమిషన్ ప్రకటన అనంతరం ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. నియమావళిలో ఆదేశాలు ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయని వాటి పట్ల పూర్తి అవగాహన కలిగించుకోవాలి అన్నారు. ఈసిఐ నెట్లో నియమావళి సమాచారాన్ని పొందవచ్చన్నారు. ఆదేశాలను తుచ తప్పకుండా పాటించాలని లేనట్లయితే చిన్న తప్పుకు కూడా పెద్ద శిక్ష పడవచ్చని గుర్తించాలన్నారు. కుల, ప్రాంత, వర్గ, జాతి, మత, బేధాలతో ప్రచారం చేయరాదన్నారు. ప్రార్ధనా మందిరాలు, ప్రభుత్వ భవనాలు ఉపయోగించరాదని, ఉదయం ఆరు గంటల నుండి రాత్రి పది గంటల వరకు మాత్రమే మైకులు ఉపయోగించాలన్నారు. ప్రజాజీవితానికి ఆటంకం కలిగించే విషయంలో ఎవరైనా ఫిర్యాదు చేసినట్లయితే 100 నిమిషాలలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనాలు ఉపయోగం, ఏజెంట్ల నియామకం, నామినేషన్ వేసేటప్పుడు పాటించవలసిన నియమ నిబంధనలు గూర్చి వివరించారు. కొత్త సంక్షేమ కార్యక్రమాలను అమలు జరుపరాదన్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో కోర్టు ఆదేశాల మేరకు ఎలక్షన్ కమిషన్ ఆదేశాలతో అత్యవసర సేవలు చేయవచ్చని వెల్లడించారు. నామినేషన్ వేసే అభ్యర్థి తప్పనిసరిగా కొత్త బ్యాంకు ఎకౌంటు ప్రారంభించవలసి ఉంటుందన్నారు. తమకు వచ్చిన ఫారం-7లలో కేవలం చనిపోయిన వ్యక్తులను మాత్రమే తొలగించడం జరిగిందని తెలిపారు. ఓటర్ల లిస్టులో పేరు ఉండి కమిషన్ సూచించిన గుర్తింపు కార్డు ఉన్న వారెవరైనా నిరభ్యంతరంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని చెప్పారు. నర్సీపట్నం ఏఎస్పీ అరీఫ్ హఫీజ్ మాట్లాడుతూ ఎన్నికలలో ఎటువంటి అక్రమాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. నియమ నిబంధనలు తుచ తప్పకుండా పాటించాలని, అతిక్రమించిన వారిపై చర్యలు ఉంటాయన్నారు. వాహనాలు, ఏజెంట్లు, ప్రచార సామగ్రి, హోర్డింగ్‌లు మొదలైన వాటికి అనుమతి పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. అల్లర్లను, అశాంతిని కలిగించే వారిపైన ,ఎన్నికల ప్రక్రియకు ఎటువంటి ఆటంకాలు కలిగించేందుకు ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు అడిగిన సందేహాలకు ఆర్డీవో సమాధానాలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నర్సీపట్నం, మాకవర పాలెం, నాతవరం, గొలుగొండ, తహశీల్దార్‌లు వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు, వివిధ శాఖలకు చెందిన ఎన్నికల విధి నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.

## ప్రశ్నార్థకంగా మారిన పెద్దాపురం రాజకీయం

పెద్దాపురం : సాధారణ ఎన్నికల సందడి పెద్దాపురం ప్రజలను, కార్యకర్తలను, రానున్న శాసనసభ్యులను ఎన్నుకోవడంలో సమాయత్తం చేసినదని అందరూ చర్చించడం ప్రారంభించారు. కాని నామినేషన్లు వేయడానికి ముందు పట్టణ రాజకీయాలలో జరుగుతున్న, రసవత్తర మార్పులు, జంపింగులు చూసి ప్రజలు నాయకులపైన, పార్టీలపైన ఇంతవరకు గల నమ్మకం, విశ్వాసం సన్నగిల్లితున్నదని వ్యాఖ్యానిస్తున్నారు. ఇంతవరకు పార్టీలకు నాయకత్వం వహించి నడిపిన నాయకులు రోజుకొక పార్టీలో చేరడం, కొత్తవారికి స్థానం కల్పించడంతో అధినాయకులు చేసిన అవమానానికి, పార్టీ కొరకు పాటుపడిన కార్యకర్తలలో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుతం పెద్దాపురం రాజకీయంలో తెలుగుదేశం పార్టీ టికెట్టు చినరాజప్పకి ప్రకటించారు. ఆయన ప్రచారం ప్రారంభించారు. ఒక రోజు తరువాత తెలుగుదేశం పార్టీలో మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అయిన బొడ్డు భాస్కర రామారావు పేరు ప్రచారం కావడంతో కలకలం ప్రారంభమైయింది. వైయస్‌ఆర్‌సీపీలో మొన్నటివరకు కోఆర్డినేటరుగా ఉన్న తోట సుబ్బారావునాయుడుని తొలగించి దేవులూరి దొరబాబుకి ఇచ్చారు. సుబ్బారావునాయుడు తెలుగుదేశంలో చేరారు. ప్రస్తుతం దవులూరి దొం´బాబు స్థానంలో పెద్దాపురం వైయస్‌ఆర్‌సీపీ టికెట్టు, ఇటీవల తెలుగుదేశం కాకినాడ ఎంపీ తోట నరసింహం వైయస్‌ఆర్‌సీపీలో చేరడంతో, ఆయన తోట వాణికి పెద్దాపురం వైయస్‌ఆర్‌సీపీ టికెట్టు కేటాయించడంతో పార్టీల కార్యకర్తలు సహనం కోల్పోతున్నారు. అదే జరిగితే చినరాజప్ప, దొరబాబుల పరిస్థితి ఏమిటి అన్నదే పెద్దాపురానికి ప్రశ్న.

## యాదవ ఆత్మీయ సమావేశం పాల్గొన్న : మళ్ల విజయ ప్రసాద్



ములగాడ:రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలి అంటూ మల్కాపురం 49 వ వార్డు యాదవ వీధిలో విజ్ఞాన మండలి యాదవ సంఘంలో యాదవ ఆత్మీయ సమావేశాన్ని గురువారం సాయంత్రం యాదవ సంఘం అధ్యక్షులు వాకాడ వాసు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వై ఎస్ ఆర్ సి పి నగర అధ్యక్షులు మళ్ల విజయప్రసాద్ పాల్గొని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే ప్రజలందరికి నవరత్నాలు అందే విధంగా అన్ని సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వెళ్లే విధంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తారని రానున్న ఎన్నికల్లో యాదవ సంఘం సభ్యులు అందరూ కలిసి పార్టీని విజయ లోకి తీసుకొని రావాలని ఆయన కోరారు ఇదేవిధంగా 2009 నుండి 2014 వరకు పారిశ్రామిక ప్రాంతంలో ఎనలేని అభివృద్ధి మా హయాంలో జరిగింది తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రజల సంక్షేమ పథకాలు దోచుకుని ప్రజలను మోసం చేశారని దీనిని ఈ ప్రాంత ప్రజలందరూ గమనిస్తున్నారు రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి సరైన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి 49 వ వార్డు 49 వార్డు అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి పిల్ల కన్నబాబు సంఘం ఉరుకుటి చిన్నరావు నూనెల చిన్నారావు నూనెల వెంకటరమణ నూనెల అప్పారావు చట్టి నూకరాజు అధిక శాతంలో యాదవ మహిళలు మరియు వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం



యలమంచిలి : జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం యలమంచిలి నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్ కుటుంబ సభ్యులు యలమంచిలి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి నుందు రోగులకు పళ్ళ రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సందరపు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు సమాన న్యాయం చేసేందుకు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్థాపించారని ప్రజా శ్రేయస్సు కోరుకునే తామంతా ఈ పార్టీకి కట్టుబడి పనిచేస్తున్నామని. జరగబోయే ఎన్నికల్లో యలమంచిలి జనసేన అభ్యర్థిగా పోటి చేస్తున్న సుందరపు విజయ్‌కుమార్ నాయకత్వాన్ని అందరు బలపరిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులను కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుందరపు సతీష్ కుమార్, బి. శ్రీను, అన్నం బాబ్జి, లవుడు లవరాజు, పైలా రామనాయుడు, దొర, కఠారి నగేష్, అనపర్తి రాజు, అప్పలరాజు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిక్కుల్లో షమి: లైంగిక వేధింపుల సెక్షన్‌తో ఛార్జిషీట్

హైదరాబాద్: టీమిండియా పేసర్ మహ్మద్ షమి మరోసారి చిక్కుల్లో పడ్డాడు. కోల్‌కతా పోలీసులు అతడిపై లైంగిక వేధింపుల అభియోగాల నమోదు చేశారు. అతడిపై నాన్ బెయిలబుల్ నేరాలతో కూడిన ఛార్జిషీట్‌ను అలీపొర్ పోలీసు కోర్టులో దాఖలు చేశారు. సెక్షన్ 498ఏ (వరకట్న వేధింపులు), 354ఏ (లైంగిక వేధింపులు) కింద కేసులు పెట్టారు. తన భార్య హసిన్ జహాన్‌తో షమీకి తీవ్ర విభేదాలున్న సంగతి తెలిసిందే.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

SHORT TENDER NOTICE

1. Tender Notice No : 17425/2011/PH/AMOH-III, Dt:13-03-2019
2. No.of Work and period : Supply of one TMX-20 Chain Mounted Machine for 183 days (01.04.2019 to 30.09.2019) to Zone-III Public Health
3. Value of work : Rs.6,58,800/-
4. Last date of receipt of application and issue of tender schedule upto : 25-03-2019 upto 1.00 PM
5. Tender opening date and time : 25-03-2019 at 4.30 PM

The interested parties can obtain the further information if any and purchase of Tender Schedule in all working hours and days from AMOH, Zone-III GVMC office the terms and conditions are according to details in Tender Schedule.

For COMMISSIONER

స్వచ్ఛ విశాఖ మన లక్ష్యం - స్వచ్ఛ ఆంధ్ర మన గమ్యం




## సజావుగా ఎన్నికల నిర్వహణకు సహకరించండి

### గ్రామస్తులకు ఎస్ఐల సూచన

ఎస్.రాయవరం : సార్వత్రిక ఎన్నికల నిబంధనల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ ధనుంజయ అన్నారు. గడిచిన రెండురోజులుగా సోముదేవునిపల్లి, దార్లపూడి తదితర గ్రామాల్లో ప్రజలకు ఎన్నికల నియమావళిని వివరిస్తూ గ్రామాల్లో వివిధ పార్టీల నాయకులు కుల, మత, ప్రాంత, వర్గ, జాతి భేదాలు వంటి అంశాలపై ప్రచారం చేపట్టరాదన్నారు. ఊరేగింపులు, సభలు, సమావేశాలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా ఉండా లన్నారు. మైక్‌సెట్‌లు ఏర్పాటు చేసే వారు ఉదయం 6 నుంచి రాత్రి 10 లోపు మాత్రమే తగుమాత్రమైన సౌండ్‌తో ప్రచారం చేసుకోవచ్చన్నారు. ప్రజలను మభ్యపెట్టే విధంగా నగదు, మద్యం, బహుమతుల పంపిణీ చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చ రించారు. ఓటు వేసేందుకు వెళ్లేముందు సరైన ధ్రువీకరణ పత్రంతో వెళ్లాలన్నారు. గ్రామాల్లో కొట్లాటలకు దారితీసేవిధంగా ప్రవర్తించే వారిపై నిఘా ఉంచామని, అటువంటి వారిపై రౌడీషీట్ తెరచి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ బి.నిహార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్‌మెన్ల పనితీరుపై ఫిర్యాదు



ఎస్.రాయవరం : మండలంలోని విద్యుత్ లైన్‌మేన్‌ల పని తీరుపై మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు సబ్‌స్టేషన్‌లో సబ్ ఇంజినీర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తిమ్మాపురం గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు ఎం.సత్య నారాయణ మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం వేలకు వేలు జీతాలు ఇస్తుంటే, గ్రామాల్లో అసిస్టెంట్లను నియమించుకుని, లైన్‌మేన్‌లతో పనులు చేయించుకుంటున్నారని ఆరోపించారు. చాలా గ్రామాల్లో లైన్‌మేన్‌లు ఎవరో తెలియని దుస్థితి నెలకొందన్నారు. ప్రజలకు అవసరమైనప్పుడు పని చేయించుకుందామంటే పనిని బట్టి రూ.100 నుంచి రూ.200 ఇస్తే గానీ పని కాని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రజలకు అందు బాటులో లేని లైన్‌మేన్‌లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## రాష్ట్రంలో వైకాపా గాలి వీస్తోంది

### పిన్నమనేని సతీష్‌వర్మ

చీడికాడ : రాష్ట్రంలో వైసీపీ గాలివీస్తోందని వైసీపీ నియోజకవర్గ నేత పిన్నమనేని సతీష్‌వర్మ అన్నారు. మండలంలోని వరహా పురంలోని ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు కాంగ్రెస్‌లో కొనసాగానని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నచ్చక వైసీపీ అధినేత జగన్ ఆశయ సాధనకు ఆకర్షితుడినై ఈనెల 9న మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో జగన్ సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారన్నారు. రాష్ట్రంలో ఏ మూల చూసినా వైసీపీ కార్యకర్తలు, అభిమానులు వున్నా రని వచ్చే నెల 11న జరిగే ఎన్నికల్లో మాడుగుల కోటపై రెండోసారి వైకాపా జెండా ఎగరడం ఖాయ మన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు జి.రాజుబాబు,డి.అప్పలనాయుడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు



గొలుగొండ : మండలంలో గురువారం పలు పంచాయతీ కేంద్రాలలో కార్యదర్శుల ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. మండలంలో ఎఎల్‌పురం, చోద్యం, కశిమి, లింగం దొర పాలెం తదితర గ్రామాలలో చలివేంద్రాలు ప్రారం భించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున తాగునీరు అందరికీ అందు బాటులో ఉండే విధంగా పంచాయతీ కేంద్రాల్లో చలివేంద్రం ఏర్పాటు చేయాలని ఇన్‌చార్జ్ ఎంపిడిఒ రవికుమార్ ఆదేశాల మేరకు గత 3 రోజులుగా అన్ని పంచాయితీల్లోను చలివేంద్రాలు ప్రారంభిస్తున్నారు. చలివేంద్ర ప్రారంభ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు అప్పారావు, పూర్ణచంద్రరావు, రమణమ్మ ఆయా గ్రామల ప్రజలు పాల్గొన్నారు.

## 120 మందిపై బైండోవర్ కేసులు

రావికమతం : కొత్తకోట పోలీస్‌స్టేషన్ పరిధిలో కొత్తకోట, టి.అర్జా పురం, చీమలపాడు, గంపవానిపాలెం గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించామని కొత్తకోట ఎస్సై శేఖరం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా సాగేందుకు ఇప్పటికే ఆయా గ్రామాల్లో రాజకీయ నాయకులతో సమీక్ష నిర్వహించామన్నారు. ఎన్నికల నిబంధనలకు, చట్టానికి లోబడి ఉండాలని సూచించా మన్నారు. ముందస్తు జాగ్రత్తగా ఆయా గ్రామాల్లోని 120 మందిని ఇప్పటికే బైండోవర్ చేశామన్నారు.

# 17న నర్సీపట్నంలో వైయస్ జగన్ బహిరంగ సభ



నర్సీపట్నం : ఈ నెల 17న నర్సీపట్నంలో వైసిపి అధ్యక్షులు వైయస్.జగన్మోహనరెడ్డి బహిరంగ సభ జరగనుందని వైసిపి నర్సీపట్నం నియోజకవర్గ కోఆర్డినేటర్ పెట్ల ఉమాశంకరగణేష్ తెలిపారు. గురు వారం పెదబొడ్డేపల్లిలోని వైసిపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లా డుతూ ఆదివారం ఉదయం నర్సీపట్నం శ్రీకన్య కూడలిలో బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. సుమారు 20వేల మందితో ఈ బహిరంగ సభ విజయవంతానికి అంతా కృషి చేయాలన్నారు. జగన్ హెలిప్యాడ్ నుంచి 2వేల ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా సభా ప్రాంగణానికి వస్తారన్నారు. జగన్‌ను ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ డివి.సూర్యనారాయణరాజు మాట్లాడుతూ వైయస్.జగన్ బహిరంగ సభకు భారీ ఎత్తున కార్యకర్తలు, నాయకులు హాజరు అయి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, నియోజకవర్గ నాయకులు సుర్ల గిరిబాబు, అంకంరెడ్డి జమీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజమండ్రి తరలివెళ్లిన అనకాపల్లి జనసైనికులు



అనకాపల్లి : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాజమండ్రిలో గురువారం తలపెట్టిన సభకు అనకాపల్లి జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివెళ్లారు. ఒక బస్సు, పది కార్లలో జనసైనికులు ఈ కార్య క్రమానికి బయలుదేరారు. పార్టీ నాయకులు ఉత్తాడ రామరాజు, దాడి బుజ్జి తదితరులు జెండా ఊపి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, ఉత్తాడ రామరాజు, కాండ్రేగుల సునీల్, సురభి హరీష్, గల్లా వినోద్, దాడి పరదేశినాయుడు, పామ్ పైడిరాజు, మారిశెట్టి శ్రీనివాసరావు, పండు గోవింద్, శ్యామ్ లాల్, రాజనాల శ్రీకాంత్, సి.హెచ్.భాను .ఐనాల నాయుడు , జ్యోతుల గణేష్, శ్యామ్ లాల్, గోపి,వాకాడ మదన్, మధాల వికాస్, కోరుకొండ సురేష్, కోరుకొండ జగదీష్ ,కాకినాడ రాజేష్, ఎస్.జి.ఎఫ్.గోపీ, తదితరులు పాల్గొన్నారు.

# కో-ఆపరేటివ్ సభ్యుల పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు

### అదనపు ఎస్పీ ఎం.నర్సింహారావు



విజయనగరం : జిల్లా పోలీసుశాఖలో పని చేయుచున్న జిల్లా పోలీసు ఉద్యోగుల కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సభ్యుల పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్‌లను అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం అందజేసారు. ఈ సంద ర్భంగా జిల్లా అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావుమాట్లాడుతూపోలీసు సంక్షేమంలో భాగంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ ఆదేశాల మేరకు ఈ మెరిట్ స్కాలర్‌షిప్‌లను విద్యార్థులకు అందజేశా మన్నారు. భవిష్యత్తులో కూడా విద్యా ర్థులు ఉన్నత విద్యను అభ్యసించడంలో మరింత ప్రతిభ కనబర్చి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. 2017-18 విద్యాసం॥ 10 వతరగతి పరీక్షల్లో 10 గ్రేడు పాయింట్లు సాధించిన పి. పవిత్ర, పి. ఇషితలకు రూ॥ 4వేలు చొప్పున, 9.7 గ్రేడు పాయింట్లు సాధించిన పి. శ్రీలక్ష్మి సాగరిక, కె. దీపికలకు రూ॥ 3వేలు చొప్పున స్కాలర్ షిప్‌లను అదనపు ఎస్పీ అందజేసారు. అదే విధంగా ఇంటర్మీ డియట్ పరీక్షల్లో 988 మార్కులు సాధించిన ఎం. దివ్యశ్రీకు రూ॥ 5వేలు, 984 మార్కులు సాధించిన పి. చాందిని, 982 మార్కులు సాధించినపి.భానుశ్రీలకు రూ॥ 4వేలు చొప్పున మెరిట్ స్కాలర్‌షిప్ లనుఅదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు అందజేసారు. ఈ కార్య క్రమంలో కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ కార్యదర్శి నీలకంఠం నాయుడు, ఇతర డైరెక్టర్లు, కో-ఆపరేటివ్ సభ్యుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజమండ్రికి బయలుదేరిన జన సైనికులు



చీడికాడ : మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గవిరెడ్డి సన్యాసినాయుడు ఆధ్వర్యంలో గురువారం మాడుగుల నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో ఐదు వందల మంది జన సైనికులు రాజమండ్రిలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్స వానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గవిరెడ్డి సన్యాసి నాయుడు మాట్లాడుతూ రాజ మండ్రిలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి పది బస్సు లతో బయలుదేరి వెళు న్నామని ఆయన తెలిపారు. ప్రస్తు తం జనసేనపార్టీకి రోజురోజుకి ప్రజలలో ఆదరణ పెరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు గండెం రాం బాబు, రౌతు ప్రసాద్, దొర నాగేష్, గొర్లి రామా రావు, లోకేష్, కుంచే జగదీష్, పోతురాజు, మహేష్, కృష్ణంపాలెం, ఘాట్ రోడ్డు జంక్షన్, ఎం.కోడూరు, వాడ పాడు గ్రామాల నుంచి జన సైనికులు రాజ మండ్రి బయలుదేరి వెళ్లారు.

# అధికారులకు ... అధికారాలొచ్చాయ్ ... !!!

- ఎన్నికల కోడ్ అమలు, సర్వత్ర ఉత్కంఠ
- రాజకీయ నేతలకు సలాం కొట్టే బాధ్యతల నుండి విముక్తి

చోడవరం : చారిత్రత్మకంగా తెలుగు రాష్ట్రాల్లో ఒకే దఫా జరుగనున్న 2019 ఎన్నికల కోడ్ అమలుతో అన్ని వర్గాల ప్రభుత్వ అధికారులు సంపూర్ణ స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నారు. ప్రజాస్వామ్యం పేరుతో ఇప్పటివరకు అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీల నేతల సిఫార్సులకు తలొగ్గే ప్రభావం నుండి ప్రభుత్వ విధుల బాహుబంధాల్లోకి ఇమడిపోయే అవకాశం అధికారులకు మళ్లీ వచ్చింది. ప్రభుత్వ విధుల్లో చేరుతున్నప్పుడు నిస్వార్థంగా, నీతి, నిజాయితీలకు కట్టుబడి పని చేస్తామని హామీలను ఇచ్చే కొందరు కాలక్రమంలో తమకు తెలియకుండానే కొన్ని రాజకీయ శక్తులకు తలొంచాల్సిన పరిస్థితులున్నాయి. అధికారులు ప్రభుత్వం తమకు నిర్దేశించిన నిభంధనలు, డ్యూటీ చార్టు ప్రకారం పనిచేస్తే కొన్ని బూర్జువా రాజకీయ నాయకులకు సలాం కొట్టనక్కర లేదని మేధావులు, ప్రజాసంఘాలు చెబు తున్నాయి. ప్రజాస్వామ్యం పేరిట అధికారం చేజిక్కుంచుకున్న కొందరు తమ పదవులను, ఆస్తులను కాపాడకునేందుకు ఎందరో మేధావులు రచించిన రాజ్యాంగాన్నే తిరిగి రాస్తూ, ప్రజల తలరాతలు మార్చేస్తున్నారు. ఇది తప్పు అని తెలిసిన ఏ ఒక్క ప్రభుత్వ అధికారి కూడా వారిని వారించడానికి ధైర్యం చేయలేకపోతున్నారు. ధైర్యం చేసి నేతలను వారిస్తే కొన్ని ప్రజా సంఘాలు ఇదే వ్యాజ్యంపై న్యాయస్థానాలను ఆశ్రయించినప్పటికి ఫలితం లేకపోతోంది. నైతిక బంధాల నుండి వర్గాలు, వర్ణాలు పేరుతో విడదీసి, 'విభజించు-పాలించు' పద్ధతిలో వ్యవహరిస్తున్న కొందరి రాజకీయ బలానికి అధికారులు దా'సోహం' అవ్వక తప్పడం లేదు. అధికారమేలుతున్న నేతకు కోపమొస్తే 'శంకరగిరి మాన్యాలు' పట్టిస్తారేమో అనే బెంగతోను, కాసులకు కక్కుర్తి సందర్భంలోను అధికారులు తలొగ్గక తప్పడం లేదు. ప్రభుత్వం నుండి తాము తీసుకుంటున్న నెలవారి ప్రతిఫలానికి న్యాయం చేసేలా ఇప్పటికైనా అధికారులు విధి నిర్వహణలో నిస్వార్థంగా నిలిస్తే 'న్యాయమైన ప్రజాప్రతినిధులకు' అధికారంలో చోటు దక్కుతుందని ప్రజాసంఘాల వారు, మేధావులు తెలియజేస్తున్నారు. ప్రభుత్వ నిభంధనలను ఆదర్శంగా చేసుకొని చోటామోటా నేతలు, బూర్జువా రాజకీయాలను దూరం పెట్టి అధికారిక విధులు చేపట్టాలని మహిళా సంఘాలు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

## వైసీపీ గెలుపునకు కృషి చేయండి



ఎస్.రాయవరం : సార్వత్రిక ఎన్నికలలో వైసిపి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. గురువారం మండల కేంద్రమైన రాయ వరంలో మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కీర్తిశేషులు వైఎస్ ఆశయాలకు అను గుణంగా ఆయన తనయుడు జగన్ స్థాపించిన పార్టీ అజెండాను ప్రజల్లోకి విస్త్రతంగా తీసుకెళ్లాలని పిలుపు నిచ్చారు. ప్రతి బూత్ లోనూ నవరత్నాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచిం చారు. ఈ సమావేశంలో మండల నాయకులు బొలిశెట్టి గోవింద రావు, కొణతాల శ్రీనివాసరావు, పుట్టా సుధాకర్, సాగి మధు వర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## పరవాడను సందర్శించిన జిల్లాపంచాయితీ అధికారిణి కృష్ణకుమారి



పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో గల బాలురహైస్కూల్ లో ఉన్నపోలింగ్ కేంద్రాలను, సర్వజ్ఞ స్కూల్ దగ్గరలో ఉన్న మంచినీటి వాటర్ ట్యాంక్ నుమరియు యస్ సి కోలనీలో ఉన్న మంచినీటివాటర్ ట్యాంక్ ను గురువారము జిల్లా పంచాయితీ అదికారి, ఎమ్ఎల్సి జోనల్ అఫీసర్ వంగకృష్ణకుమారి తనీఖీ చేసారు. అనంతరము ఆమె మాట్లాడుతూ వేసవికాలమును దృష్టిలోఉంచుకుని మంచి నీటిట్యాంక్‌లను శుభ్రము చేసి మంచినీళ్ళను నిత్యముప్రజలుకు అందజేయాలనీ అధికారులకు సూచించారు.పైపులుదగ్గర వున్న నీళ్ళునువెంటనేతొలిగించాలనీ అదికార్లును అదేశించారు.ఈకార్యక్రమంలో అర్ డబ్లూయస్ ఎఇ షణ్ముఖ, పరవాడపంచాయితీ కార్యదర్శి యమ్ .శుభాష్, పైలరమణ, రొంగలి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గురుకుల ప్రవేశపరీక్షకు ఏర్పాట్లు

గొలుగొండ : 2019-2020 ఏడాదికి గాను ఈ నెల 15వ తేదీన సాంఘిక సంక్షేమ గురుకుల ప్రవేశానికి అర్హత పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు గురుకుల కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డి.రాజారావు తెలిపారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 5వ తరగతిలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులు 15వ తేదీ ఉదయం 10 గంటలకు పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని కోరారు. హాల్ టికెట్‌తో హాజరు కావానలి కోరారు.

## జనసేన అభ్యర్థిగా సుందరపు ఖరారు

యలమంచిలి రూరల్ : జనసేన పార్టీ యలమంచిలి నియోజకవర్గ అభ్యర్థిగా సుందరపు విజయ్‌కుమార్ పేరును ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. బుధవారం రాత్రి విడుదల చేసిన అభ్యర్థుల జాబితాలో ఆయన పేరు ప్రకటించారు. పాయకరావు పేట నియోజకవర్గం నుంచి నక్కా రాజుబాబు ఎన్నికల బరిలో దిగనున్నారు.

## జనసేన ఆవిర్భవ దినోత్సవంకు 200 మంది కార్యకర్తలు పయనం



మాట్లాడుతున్న నాయకులు మారిశెట్టి రాజా

నర్సీపట్నం : జనసేన పార్టీ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా గురువారం నర్సీపట్నం నియోజకవర్గం నాలుగు మండలాల్లో ఉన్న 200 మంది కార్యకర్తలు సుమారు నాలుగు బస్సుల్లో రాజమండ్రి బహిరంగ సభకు పయనమయ్యారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మారిశెట్టి రాజా, గణేష్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవ దినోత్సవ సభలో జనసేన మ్యానిఫెస్టో ప్రకటించనున్నారన్నారు. అనకాపల్లి ఎంపి అభ్యర్థిగా పార్థసారథిని గెలిపించుకుంటామని చెప్పారు. నర్సీపట్నం నియోజకవర్గంలో జనసేన అభ్యర్థి ఎవరైనా గెలుపుకు కృషి చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్రి సురేష్, పి.నాయుడు, వాకా జాని, కొప్పాక కళ్యాణ్, అల్లు నరేష్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ రికార్డుల స్వాధీనం

కొయ్యూరు : మండల పరిషత్ కార్యాలయంలోని బీరువాని ఉపాధి హామీ చింతపల్లి సహాయ ప్రాజెక్టు సంచాలకులు రవీంధ్ర నాథ్, ఏపిఒ కొండబాబు, కొయ్యూరు ఎస్సై అసిరితాత, వీఆర్వో పండయ్య, వెలుగు సిసి అప్పారావు సమక్షంలో తెరిచారు. ఇటీవల కాలంలో స్థానిక సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు సస్పెండ్ అయ్యారు. ఈ నేపథ్యంలో అధికారుల సమక్షంలో పంచ నామా చేసి బీరువా తెరిచి రికార్డులను స్వాదీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రహమాన్ పాల్గొన్నారు.

# మాటతప్పని నాయకుడు జగన్

కాకినాడ రూరల్: మాటతప్పని.. మడమ తిప్పని.. నాయకుడు వైఎస్సార్ తనయుడు వైఎస్ జగన్ మోహనరెడ్డి అని యువజన నాయకుడు గీసాల శ్రీనివాసరావు అన్నారు. వైయస్సార్ పార్టీ రూరల్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడుగా గీసాల శ్రీనివాసరావును ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ మండలం గంగనాపల్లి గ్రామం గీసాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయం నుండి సుమారు 600 బైకులతో కొవ్వాడ, చీడిగ ఇంద్ర పాలెం, స్వామి నగర్,సామర్లకోట రోడ్డు ,మాధవపట్నం, సర్పవరం మీదుగా గా సర్పవరం జంక్షన్ కు చేరుకుని అక్కడ నుండి రమణయ్య పేట పార్టీ కార్యాలయం వద్దకు భారీ ర్యాలీతో చేరుకున్నారు. ముందుగా గంగనాపల్లి లో మహిళలు హారతి ఇచ్చి, కరప మండలం వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు కర్నాసుల సీతారామాంజనేయులు, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి జమ్మలమడక నాగమణి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద కన్నబాబుని గజమాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈరోజు చాలా ఆనందంగా ఉందని ప్రతి ఒక్కరు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గీసాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మోటార్‌సైకిల్ ర్యాలీతో పార్టీ శ్రేణులకు నూతన ఉత్సాహాన్ని ఇచ్చింది అన్నారు. సాయంత్రం 5 గంటలకు ఎన్నికల కోడ్ ప్రకటించనున్న నేపథ్యంలో మొదటి సభ తూర్పుగోదావరి జిల్లా కాకినాడ లో నిర్వహించడం శుభ సూచకం అన్నారు.రాజకీయ పార్టీలకు తూర్పు సెంటిమెంట్ ఎక్కువ ఉంటుందని ఎన్నికల కోడ్ ప్రకటించిన తరువాత మొదటి సభ ఇక్కడ నిర్వహించడంతో పార్టీ విజయానికి నాంది పలుకుతుంది అన్నారు. రాష్ట్ర ప్రజల కోసం జగన్మోహన్ రెడ్డి అలుపెరుగని పోరాటం చేస్తున్నారని ఆయన తెలిపారు. చంద్రబాబు అబద్ధపు హామీలు,మాటలు మార్చే మాంత్రికుడని దేనినైనా సరే తమ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకునే నాయకుడు అన్నారు. డ్వాక్రా రుణమాఫీ, రైతు రుణమాఫీ మీ కాగితాలకే పరిమితం అయింది కానీ అమలు ఎక్కడా జరగలేదని ధ్వజమెత్తారు.గత నాలుగున్నరేళ్లుగా గుర్తుకురాని ప్రజల మీద ఎన్నికలు రెండు నెలలు ఉండడంతో మరోసారి అబద్ధపు హామీలు తో ప్రజలను మోసం చేసేందుకు చూస్తున్న కపట సూత్రధారి చంద్రబాబు అని ఆయన అన్నారు.రానున్న ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో వైయస్సార్ పార్టీ గెలుపొందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# మహాకవి “మధునాపంతుల” సాహిత్యం అజరామరం

**“తెలుగు భారతి”సభలో కోనసీమ మహిళామండలి అధ్యక్షురాలు అనంతలక్ష్మీదేవి అభిబాషణ**



అమలాపురం,: మహాకవి మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి కావ్యాలు అజరామరంజని, తెలుగు గెడ్డపైఆయన రచనలు శాశ్వతంగా నిలిచిపోతాయని కోనసీమ మహిళా మండలి అధ్యక్షురాలు పోలిశెట్టి అనంతలక్ష్మీదేవి అన్నారు.ఇటీవల స్థానిక కొండారెడ్డి వీధిలోని సాహిత్య సాంస్కృతిక సేవా సంస థ''తెలుగుభారతి''ఆధ్వర్యంలో మధునాపంతులవారి శతజయంతిసభ జరిగింది.ఈసభకు అధ్యక్షత వహించిన అనంతలక్ష్మీదేవి కవి చిత్రపటాన్ని ఆవిష్కరించి పుష్పాంజలి ఘటించారు.సభకు ముఖ్యఅతిధిగా హజరైన కవయిత్రి యువ సాహితీవేత్త ఆకొంగి ధన్వంతరీ ప్రసంగిస్తూ “అభినవ నన్నయ్య” బిరుదు తెలుగు సాహిత్యంలో మధునా పంతుల వారికే చెల్లుతుందన్నారు. ఆమె కవి పద్యాలుగానంచేసి ఆయన జీవిత విశేషాలు పేర్కొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో తెలుగు భారతి కన్వీనర్లు బి.ఎస్. రాజు,డా.. శ్రీపాదరామకృష్ణ, ఆకొండి కృష్ణశాస్త్రి, అంకెం రంగారావు, మంత్రి ప్రగఢ అనూరాధ, మంగిపూడి లలిత, ఆకెళ్ళ నాగ సామ్రాజ్య లక్ష్మీ, భూపతిరాజు సత్యవతి, బుద్ధరాజు అమృత, సూర్యాంభిక, సాహితి, బుద్ధరాజు సుబ్రహ్మణ్యం రాజు, రుద్రరాజు కృష్ణంరాజు, బి.సతీష్‌వర్మ, తదితరులు పాల్గొని కవికి పుష్పాంజలి ఘటించారు.


## ఎ.బి.వి.పి ఆధ్వర్యంలో నేషన్ ఫస్ట్ వోటింగ్ మస్ట్ పోస్టల్ విడుదల

భీమునిపట్నం: చిట్టివలస లో ఉన్న నాయుడు డిగ్రీ కళాశాలలో ఎ.బి.వి.పి ఆధ్వర్యంలో భీమిలి బాగ్ కార్యకర్తలతో సమవేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంకు జిల్లా కో ఆర్డినేటర్ కె భాను అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంకు ముఖ్య అతిదిగా పాల్గొన్న ఎల్ అచ్చిబాబు నేషన్ ఫస్ట్ వోటింగ్ మస్ట్ పోస్టల్ విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం కోసం జీవిద్దాం దేశం కోసం ఓటు వేద్దాం అంటూ ప్రతీ ఒక్కరు ఓటును వినియోగించు కోవాలని అన్నారు.ఓటు వేస్తున్న 65 శాతం మంది మాత్రమే దేశ భవిష్యత్ ను నిర్ణయిస్తున్నారని ఓటుని వెయ్యని 35 శాతం ప్రజలు భారతదేశాన్ని గాలికి వదిలయికుండా వంద శాతం వినియోగించుకోవాలని అన్నారు. మనం వేసే ఓటు సుస్థిర మైన సమర్థవంత మైన ప్రభుత్వాన్ని నిర్మించాలని అన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి దేశానికి ఓటు వేయండి
### ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడ : రాష్ట్రాభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యమని కాకినాడ సిటి ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం 9, 20 డివిజన్ లలో కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి చలామలశెట్టి సునీల్, వనమాడి కొండబాబు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. గొడారిగుంట, రాజ్యలక్ష్మి నగర్, శెట్టిబలిజిపేట, ఉప్పర కాలనీ, గణేష్ నగర్, మహాలక్ష్మి నగర్, ఎన్టీఆర్ నగర్, కమేళా ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. కంపర రమేష్ ఆధ్వరంలో స్థానిక యువత సుమారు 100 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. మహాలక్ష్మి నగర్‌కు చెందిన వైఎస్సార్ పార్టీ కార్యకర్తలు గొరుసు దుర్గారావు తన అనుచరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి వనమాడి కొండబాబు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జననీరాజనాలు పలుకుతూ ఎమ్మెల్యే కొండబాబు, సునీల్‌లపై పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో మేయర్ సుంకర పావని, నున్న దొరబాబు, కొప్పనాతి సత్యనారాయణ, శీకోటి అప్పలకొండ, వాసంశెట్టి చిట్టప్ప, బూడి ప్రకాష్, గొరుసు దుర్గారావు, సూర్య నారారాయణ, బాషా, అద్దంకి వీరబాబు, మల్లాడి ప్రసాద్, చాపల ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరి రామ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరిన యువకులు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం గ్రామానికి సంబంధమైన దాదాపు ముప్పై మంది యువకులు బిజేపి శంఖవరం మండల ప్రదాన కార్యదర్శి పడాల.నాగు పర్యవేక్షణలో ప్రత్తిపాడు అసెంబ్లి కన్వీనర్ చిలుకూరి.రామ్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. వీరందరికీ బీజేపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా చిలుకూరి.రామ్ కుమార్ మట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఏపీకి కేంద్రం ఇచ్చిన హమీలన్నీ దాదాపు నెరవేర్చింది అని తేలిపారు.ఈ కర్యక్రమంలో కాకినాడ పార్లమేంటరీ మీడియా కో కన్వీనర్ పడాల. నాగు,జిల్లా కార్యవర్గ సభ్యులు గంటా బాలుదోర,యువమోర్చా కార్యవర్గ సభ్యులు అద్దట్ర.వెంకన్నదోర, అద్దట్ర. వరహాలబాబు,బాలిపల్లి. చక్రి,గోర్లీ.రాజూబాబు తదితరులు పాల్గోన్నారు.

# 18 నుండి 'పది' పరీక్షలు

**ఏర్పాట్లు పూర్తి జిల్లా విద్యాశాఖాధికారి అబ్రహం**



కాకినాడః 2019 విద్యాసంవత్సరానికి సంబంధించి పదోతరగతి పరీక్షలు ఈ నెల 18 నుండి మార్చి3 తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తగిన ఏర్పాటు పూర్తి చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.అబ్రహం తెలిపారు. ఈ పబ్లిక్ పరీక్షలకుగాను జిల్లా వ్యాప్తంగా 68,505 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరు కానున్నారని ,రెగ్యూలర్ బాలురు 33,960,బాలికలు 34,468 ,ప్రయివేటు విద్యార్థులు 77మంది కలిపి మొత్తం 68పరీక్షలు వ్రాసేందుకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. తెలుగు మీడియం 30,672, ఇంగ్లీషుమీడియం 37,756 మంది పరీక్షలు వ్రాస్తారని తెలిపారు.ఇందుకు గాను 307 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు.ఇప్పటికే పరీక్షా పత్రాలను పరీక్షా కేంద్రాల సమీపంలోని సబ్ ట్రెజరీ కార్యాలయాలు,పోలీసు స్టేషన్‌లలో భద్రపరచినట్లులెలిపారు. పరీక్షా నిర్వహణ విధులు కేటాయించబడిన ఉపాధ్యాయులకు విడతల వారీగా శిక్షణ అందించామని తెలిపారు.గత విద్యా సంవత్సరం 45,957 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 64,380 మంది ఉత్తీర్ణులయ్యారని 94.48శాతంతో జిల్లా రాష్ట్రంలోనే రెండవ స్థానంలో నిలిచిందని ఆయన తెలిపారు. ఈ విద్యాసంవత్సంలో ఉత్తీర్ణతా శాతం నూరు శాతం సాధించి రాష్ట్రంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.పరీక్షల నిర్వహణ తేదీలు మార్చి 18న పస్ట్ లాంగ్వేజ్ పేపర్1,19న పస్ట్ లాంగ్వేజ్ పేపర్2,20న సెకండ్ లాంగ్వేజ్,22న ఇంగ్లీషు పేపర్1పరీక్ష, ఎమ్మెల్సీ ఎన్నికల నేపద్యంలో ఏఇల్ 3కు పోస్టుపన్ అయ్యిందని తెలిపారు.23న ఇంగ్లీష్ పేపర్2, 25న మేథమెటిక్స్ పేపర్1, 26న మేథమెటిక్స్ పేపర్2, 27న జనరల్ సైన్స్ పేపర్1,28న జనరల్ సైన్స్ పేపర్ 2,29న సోషల్ స్టడీస్ పేపర్1,30న సోషల్ స్టడీస్ 2, మే1 ఓరియంటల్ స్కీంలో పేపర్ 2,మే 2న సాంకేతిక విద్య పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.పరీక్షలు ప్రతీ రోజు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం12.45 గం॥ల వరకు జరుగుతాయని విద్యార్థినీ విద్యార్థులు హాల్ టిక్కెట్లతో పరీక్షా సమయానికి10 నిమిషాలు ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

## కాట్రేనికోన మండలం లో... నేటి నుంచి దాట్ల బుచ్చిబాబు ఎన్నికల ప్రచారం



కాట్రేనికోన : కాట్రేనికోన మండలం లో పల్లంకుర్రు పరిసర ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. తెలుగుదేశం పార్టీ ముమ్మిడివరం నియోజకవర్గ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు కాట్రేనికొన మండల పరిధిలోని గ్రామాల్లో పర్యటించనున్నారు. అనంతరం తమ పరిపాలన లో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధి పనులను, నియోజకవర్గం లోని తాము చేసిన అభివృద్ధి పనులను, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని నిర్ణయించారు. కాట్రేనికోన మండల గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం నేటి నుంచి ప్రారంభం కానుంది.

## ఘనంగా సత్తమ్మతల్లి వార్షిక జాతర

**అమ్మవారిదర్శనానికి భారులుతీరిన భక్త జనం**

సింహాచలం : శ్రీ సింహాద్రినాధుని సోదరీ 14చుట్టుప్రక్కల గ్రామప్రజల ఆరాధ్యదేవత పొలిమేరదేవత అయినటువంటి శ్రీ సత్తమ్మతల్లి వార్షిక జాతర గురువారంనాడు ఘనంగా జరిగింది .

పండుగ పురష్కరించుకొని అమ్మవారిఆలయాన్ని వివిధ రకాలపుష్పాలతో మిరుమిట్లుగొలిపే విద్యుత్కాంతులతో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. తెల్లవారుజామునుంచే భక్తులు అమ్మవారి దర్శనానికి బారులుతీరారు అమ్మవారికి పసుపుకుంకుమలు సమర్పించడానికి మహిళా భక్తులు వేలాదిగా ఆలయానికి చేరుకోవడంతో ఆలయప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది .

భక్తులకు భారీఎత్తున ప్రసాదవితరణ మరియు అన్నదానం ఆలయ భక్తబృందం వారు ఏర్పాటుచేశారు.

సాయంత్రం సబ్బవరం కళాకారులతో ఏర్పాటుచేసిన బుర్రకథ కార్యక్రమం జనాలను అలరించింది. ఆలయఅభివృధి కమిటీ గౌరవాధ్యక్షులు విజేఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మరియు అధ్యక్షులు పి వెంకటరావు మరియు అడివివరం కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ కర్రి స్వామి ఆలయ కమిటీ ప్రతినిధి గంట్ల కనకరాజు అడివివరం కో ఆపరేటివ్ బ్యాంకు ఉపాధ్యక్షుడు ఎర్రవరమ్ బాబు డైరెక్టర్ గంట్ల కిరణ్ మజ్జి సూరిబాబు ఇతరులు అమ్మవారిని దర్శించుకొని తీర్ధప్రసాదములు స్వీకరించారు.

## 'మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం'

కాకినాడః దేశాభివృద్ధి ప్రధాని మోదీతోనే సాధ్యమని భాజాపా కాకినాడ నగర అధ్యక్షుడు చిట్నీడి శ్రీనివాస్ పేర్కొన్నారు. కాకినాడ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేసేందుకు తనకు అవకాశం కల్పించాలని జిల్లా అధ్యక్షులు యెనిమిరెడ్డి మాల కొండయ్యను చిట్నీడి కోరారు. ఈ సందర్భంగా చిట్నీడి శ్రీనివాసు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోది అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసారని, రాష్ట్రాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి చేస్తున్నారని, ప్రధానిగా మళ్లీ నరేంద్ర మోదీయే అధికారంలోకి రావాలని, మోదీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని చిట్నీడి అన్నారు. ఈ సందర్భంగా యెనిమిరెడ్డి దరఖాస్తు పరిశీలించి అధిష్టానానికి సిఫార్స్ చేస్తానన్నారు. చిట్నీడి వెంట అన్నవరం సత్యనారాయణమూర్తి దేవాలయం ట్రస్ట్ మెంబర్ మరియు భాజపా జిల్లా ప్రధానకార్యదర్శి సింగలదేవ్ సత్తిరాజు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్‌రూం, కౌంటింగ్ హాల్ పరిశీలన

పెద్దాపురంః సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఏప్రిల్ నెలలో జరిగే పెద్దాపురం నియోజకవర్గ లోక్ సభ, శాసనసభ ఎన్నికల నిర్వహణకు కాకినాడ జె.ఎన్.టి.యులో గల బేసిక్ సైన్స్ అండ్ స్కూలు ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ క్యాంపస్లో కేటాయించిన స్ట్రాంగు రూములు, కౌంటింగు హాలును గురువారం పెద్దాపురం నియోజక వర్గ రిటర్నింగు అధికారి మరియు ఆర్డీ ఓ ఎన్.ఎస్.వి.బి. వసంతరాయుడు సహాయ రిటర్నింగు అధికారి కె.గోపాలకృష్ణతో కలిసి పరిశీలించి, పెద్దాపురం డి.ఐ.ఓ.ఎస్ జ్యోసిలాకు పలు సూచనలు జారీచేశారు. కేంద్రం వద్ద రిసెప్షన్ కేంద్రాలు, స్ట్రాంగు రూములు ఏర్పాటు, కొలతలు స్కెచ్లతో ప్రతిపాదనలు రూపొందించాలని డి.ఐ.ఓ.ఎసకి ఆర్డీఓ ఆదేశించారు. ఆయన వెంట పెద్దాపురం మండల సర్వేయర్ సామొరు, ఎలక్షన్ డి.టి నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## 18నుంచి నామపత్రాల స్వీకరణ

పెద్దాపురంః నియోజకవర్గ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఈ నెల 18వ తేదీ నుంచి నామపత్రాలు స్వీకరించడం జరుగుతుందని పెద్దాపురం ఆర్డీ ఓ, నియోజకవర్గ రిటర్నింగు అధికారి ఎన్.ఎస్.వి.బి.వసంతరాయుడు తెలిపారు. గురువారం పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ 18వ తేదీన ఎన్నికలకు సంబంధించిన ప్రకటన జారీ చేస్తుందని, అదే రోజు నుంచి అభ్యర్థుల నామినేషన్స్ స్వీకరిస్తామని చెప్పారు. ఈ ప్రక్రియ ప్రతి రోజు 10 గంటలు నుండి మధ్యాహ్నం 3 గంటలు వరకు స్వీకరిస్తారని తెలిపారు. ఈ నెల 25వ తేదీ నామినేషన్లుకు చివరి తేదీగా తెలిపారు. ప్రజలు నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవడానికి ప్రభుత్వ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని చెప్పారు. నియోజకవర్గంలో 95 సమస్యాత్మక పోలింగు కేంద్రాలు గుర్తించామని, ఈ కేంద్రాల్లో పారామిలట్రీ దళాలను నియమించడంతో పాటు మొత్తం ప్రక్రియను వీడియో తీయనున్నట్లు తెలిపారు. ఓటు ఉన్న ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలని ఆర్డీఓ కోరారు.

## వైభవంగా చిన్న శేషవాహనోత్సవం రాత్రికి హంస వాహనోత్సవం



రావులపాలెం : రావులపాలెంలో వేంచేసియున్న శ్రీ అలివేలు మంగ పద్మావతి, ఆండాళ్ సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దశమ వార్షిక బ్రహ్మోత్సవాలల్లో భాగంగా గురువారం ఘనంగా చిన్న శేషవాహనోత్సవం నిర్వహించారు. బ్రహ్మశ్రీ ఖండవల్లి రాజేశ్వర వర ప్రసాదాచార్యులు బ్రహ్మత్వంలో వాడపల్లి కమలనాథ్ ఆచార్యులు, అర్చక పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా వైష్ణవ సాంప్రదాయం ప్రకారం నిర్వహించారు. ఉదయం గ్రామ పుర వీధుల్లో శ్రీవారి చిన్న శేషవాహనోత్సవం అత్యంత భక్తి శ్రద్దలతో, వేదమంత్రోఛ్చారణలతో శ్రీశ్రీనివాస శరణాగతి దీక్షాపరుల గోవింద నామస్మరణలతో భజన, కోలాట బృందాలతో రామడోలు వాయిద్యాలతో, భక్త జనసందోహ భగవన్నామ సంకీర్తనలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం సరస్వతి హోమం నిర్వహించారు.

సాయంత్రం 253 మంది గోవింద మాలదారుల గోవింద నామస్మరణలతో మేళతాళాలతో, కోలాటాలు, బాణా సంచా కాల్పుల నడుమ స్వామి వార్ని పుర వీధులలో హంస వాహనోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమములు ఆలయ కమిటీ చైర్మన్ పడాల పెద వెంకటరెడ్డి పర్యవేక్షణలో ఆలయ పాలకమండలి సభ్యులు, గ్రామ పెద్దలు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# కలక్టరేట్లో ఎన్నికల కంట్రోల్ రూమ్

**ఎన్నికల పర్యవేక్షణకు ప్రత్యేక విభాగాలు నోడల్ అధికారులుగా రాజమహేంద్రవరం మున్సిపల్ కమీషనర్ -- సుమిత్ కుమార్ గాంధీ, డిఎఫ్ఓ నందిని సలారియా**



కాకినాడః జిల్లాలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు మరియు సాధారణ ఎన్నికల పర్యవేక్షణ కోసం కంట్రోల్ రూమ్ ను పూర్తి స్థాయిలో కాకినాడ కలక్టరేట్లోని ప్రజావాణి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసారు. ఎన్నికల నిర్వహణలో వివిధ విభాగాలను పర్యవేక్షణను ఈ కంట్రోల్ రూమ్ నుండి చేపడుతారు.

ఈ కంట్రోల్ రూమ్ పర్యవేక్షక అధికారిణిగా డిఎఫ్ ఓ నందిని సలారియాను నియమించారు. ఈ కంట్రోల్ రూమ్లు సమాచార విభాగం, 1950 టోల్ ఫ్రీ నెంబరు, ఇవిఎమ్లు నిర్వహణ విభాగం, ఐసిటి యాప్ల హెల్ప్ లైన్, మీడియా మోనిటరింగ్ సెల్, అభ్యర్థుల వ్యయ పరిశీలక విభాగం, సి-విజిల్, సువిధ వంటి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసారు.

మీడియా మోనిటరింగ్ విభాగం ద్వారా ప్రతికలు మరియు టివిలలో వచ్చే వార్తల విశ్లేషణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన, ఫెయిడ్ న్యూస్ మరియు సోషల్ మీడియా వంటి అంశాలను పర్యవేక్షించడానికి అవసరమైన టివిలు, కంప్యూటర్లు ఏర్పాటుతోపాటు కౌసల్ గోదావరి శిక్షణ పొందిన యువత సేవలను వినియోగిస్తున్నారు. పత్రికలలో మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే వార్తలను పర్యవేక్షించడానికి ప్రత్యేక సాఫ్ట్ వేర్ ను వినియోగిస్తున్నారు.

ఈ కంట్రోల్ రూమ్ ద్వారా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలును రామ హేంద్రవరం మున్సిపల్ కమీషనర్ సుమిత్ కుమార్ గాంధీ పర్యవేక్షిస్తున్నారు. కోడ్ ఉల్లంఘన పై వచ్చే ఫిర్యాదుల పై తక్షణం స్పందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసారు.

కంట్రోల్ రూమ్ లో ఏర్పటు చేసిన వివిధ విభాగాలకు సిబ్బందిని కేటాయించడంతోపాటు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. ఎన్నికల పర్యవేక్షణకై కంట్రోల్ రూమ్లో చేసిన ఏర్పాట్లను మరియు ఎన్నికల పర్యవేక్షణను జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా గురువారంనాడు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు చూపించి వాటి పనితీరును వివరించారు.



రెల్లివీధిలో ప్రాథమిక పాఠశాలలో విద్యా చైతన్య సదస్సులో విశ్రాంత ఐఎఎస్ అధికారి శర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వాడలో చదువుతున్న పేద విద్యార్థులు విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని విశ్వ విద్యాలయ స్థాయికి ఎదగాలన్నారు. ఎస్ఎం ఎస్‌పి సేవా ట్రస్టు వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ, ఉపాధ్యాయురాలు లలిత, కె. వెంకటరావు, ఉత్తమ కుమార్, మీసాల ఎల్లుస్వామి, మంగళ గిరి ప్రసాదారవు తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజూ అదే జోరు

## -వరుస లాభాల్లో స్టాక్ మార్కెట్లు
## -సెన్సెక్స్ 217, నిఫ్టీ 40 పాయింట్లు వృద్ధి
## -ఆర్థిక, ఇంధన షేర్లు ఆకర్షణీయం



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాల్లో దూసుకుపోతున్నాయి. అంతర్జాతీయ స్టాక్ మార్కెట్ల పతనం మధ్య కూడా బుధవారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 216.51 పాయింట్లు పుంజుకుని 37,752.17 వద్ద ముగియగా, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 40.50 పాయింట్లు పెరిగి 11,341.70 వద్ద నిలిచింది. అంతకుముందు రెండు రోజుల్లోనూ దేశీయ సూచీలు భారీ లాభాలనే అందుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆర్థిక, ఇంధన రంగాల షేర్లు మదుపరులను ఆకట్టుకోవడంతో మూడో రోజూ సూచీలు లాభాల్లోనే పయనించాయి. ఇండస్ఇండ్ బ్యాంక్ షేర్ విలువ అత్యధికంగా 4.15 శాతం పెరుగగా, యెస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్‌బీఐ, బజాజ్ ఆటో, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు 3.67 శాతం వరకు లాభపడ్డాయి. అయితే భారతీ ఎయిర్‌టెల్ షేర్ విలువ గరిష్ఠంగా 4.08 శాతం నష్టపోయింది. వేదాంత, సన్ ఫార్మా, టాటా స్టీల్, ఓఎన్‌జీసీ, టాటా మోటార్స్, ఎన్టీపీసీ, కోల్ ఇండియా షేర్లు 3.48 శాతం మేర క్షీణించాయి.

ఆయా రంగాల వారీగా బ్యాంకింగ్, ఫైనాన్స్, రియల్టీ, ఎనర్జీ షేర్లు 1.42 శాతం వరకు లాభపడితే, టెలికం, మెటల్, పవర్, టెక్నాలజీ, హెల్త్‌కేర్ సూచీలు 2.60 శాతం మేర నష్టపోయాయి. అయినప్పటికీ విదేశీ మదుపరుల నుంచి పెట్టుబడుల రాక, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ బలపడటం వంటివి మార్కెట్ ర్యాలీకి దోహదపడ్డాయని ట్రేడింగ్ విశ్లేషకులు చెబుతున్నారు. బుధవారం రూపాయి విలువ మరో 17 పైసలు పుంజుకున్నది. మంగళవారం కూడా 18 పైసలు పెరిగిన సంగతి విదితమే. ఇక గడిచిన మూడు రోజుల్లో సెన్సెక్స్ 1,080.74 పాయింట్లు, నిఫ్టీ 306.30 పాయింట్ల చొప్పున లాభపడ్డాయి. మరోవైపు అంతర్జాతీయంగా ఆసియా మార్కెట్లలో షాంఘై సూచీ 1.09 శాతం, జపాన్ 0.99 శాతం, కొరియా 0.41 శాతం, హాంకాంగ్ 0.39 శాతం చొప్పున దిగజారాయి. ఐరోపా మార్కెట్లలోనూ జర్మనీ 0.05 శాతం నష్టపోయింది. అయితే ఫ్రాన్స్ 0.32 శాతం, బ్రిటన్ 0.04 శాతం చొప్పున పెరిగాయి.

నష్టాల్లో విమానయాన షేర్లు

డీజీసీఏ తీసుకున్న నిర్ణయం.. స్పైస్‌జెట్, జెట్ ఎయిర్‌వేస్ షేర్లను ముంచేసింది. బుధవారం ట్రేడింగ్‌లో ఆ సంస్థల షేర్ విలువ 2 శాతానికిపైగా నష్టపోయింది. ఒకానొక దశలో స్పైస్‌జెట్ షేర్ విలువ ఏకంగా 8 శాతం వరకు క్షీణించినా.. తిరిగి కోలుకున్నది. చివరకు బీఎస్‌ఈలో రూ.77.15 వద్ద స్థిరపడింది. ఇథియోపియా విమాన ప్రమాదం నేపథ్యంలో భద్రతా కారణాల ద ృష్ట్యా బోయింగ్ 737 మ్యాక్స్ 8 విమాన సేవలను నిలిపివేయాలని భారతీయ విమానయాన నియంత్రిత సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) మంగళవారం నిర్ణయం తీసుకున్నది. దీంతో స్పైస్‌జెట్ 12 మ్యాక్స్ 8 విమానాలు నిలిచిపోయాయి. గురువారం కూడా మరో 35 విమానాలు నిలిచిపోతున్నట్లు స్పైస్‌జెట్ తెలిపింది. మరోవైపు జెట్ ఎయిర్‌వేస్‌కు చెందిన 5 విమానా లూ నిలిచిపోగా, ఆ సంస్థ షేర్ విలువ బీఎస్‌ఈలో 2.06 శాతం నష్టంతో రూ.240. 60 వద్ద ముగిసింది. ఇంట్రా-డేలో 4 శాతం వరకు నష్టపోవడం గమనార్హం. అయితే ఇండిగో షేర్ విలువ మాత్రం 2.11 శాతం పెరిగింది. బీఎస్‌ఈలో దీని షేర్ విలువ రూ.1,301.45గా ఉన్నది.

# నా భర్త వ్యాపారాల గురించి తెలియదు

## -ఈడీ అడిగిన ప్రశ్నలకు చందా కొచ్చర్ సమాధానం



న్యూఢిల్లీ: వీడియోకాన్ గ్రూపునకు ఇచ్చిన రుణాల కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఐసీఐసీఐ బ్యాంక్ మాజీ సీఈవో చందా కొచ్చర్ నుంచి పలు విషయాలను రాబట్టింది. గడిచిన వారంలో నాలుగు రోజులపాటు విచారించిన ఈడీ పలు కీలక సమాచారాన్ని సేకరించింది. ఈడీ వర్గాలు అడిగిన ప్రశ్నకు కొచ్చర్ సమాధానమిస్తూ.. వీడియోకాన్ గ్రూపునకు రుణాలు మంజూరు చేస సమయానికి తన భర్త దీపక్ కొచ్చర్‌కు, ఆ గ్రూపు చైర్మన్ వేణుగోపాల్ ధూత్‌లకు మధ్య ఉన్న వ్యాపార లావాదేవీల గురించి తనకు తెలియదన్నారు.

వీడియోకాన్ గ్రూపునకు ఐసీఐసీఐ బ్యాంక్ రూ.300 కోట్ల రుణాన్ని ఇచ్చిన మరుసటి రోజే కొచ్చర్ భర్త దీపక్ కొచ్చర్‌కు చెందిన నూపవర్ రెన్యూవబుల్ ఎనర్జీకి వీడియోకాన్ గ్రూపు రూ.64 కోట్ల రుణాన్ని మంజూరు చేసిన విషయంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చందాకొచ్చర్‌ను ప్రశ్నించింది. దీనిపై స్పందించిన కొచ్చర్.. బ్యాంక్ కార్యకలాపాల గురించి నా భర్తతో చర్చించను..దీంతో రుణం మంజూరు చేసినందుకు ప్రతిఫలం తీసుకున్నామనడానికి ఆస్కారం లేదు.

రుణ మంజూరు కమిటీ అర్హతను పరీక్షించిన తర్వాతనే వీడియోకాన్ గ్రూపునకు రుణం మంజూరు చేశాము అని పేర్కొన్నారు. చందా కొచ్చర్, ఆమె భర్త చెప్పిన సమాధానాలపై అసంత ృప్తిని వ్యక్తంచేసిన ఈడీ... వారిపై ఇప్పటికే లుక్ అవుట్ నోటీసును జారీ చేసింది కూడా.

జూన్ 2009 నుంచి అక్టోబర్ 2011 మధ్యకాలంలో ఐసీఐసీఐ బ్యాంక్..వీడియోకాన్ గ్రూపునకు ఆరు విడుతల్లో రూ.1,875 కోట్ల రుణాన్ని అందించింది. వీటిలో 84 శాతం నిరర్థక ఆస్తులుగా గుర్తించింది.

# అనిల్ అంబానీ జైలుకేనా?

## -ఎరిక్సన్ బకాయిల చెల్లింపుల్లో కొనసాగుతున్న ఉత్కంఠ
## -నిధుల విడుదలకు ఆర్‌కామ్ పిటిషన్‌పై ఆదేశాలను రిజర్వ్‌లో పెట్టిన ఎన్‌సీఎల్ఏటీ

న్యూఢిల్లీ: రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్) అధినేత అనిల్ అంబానీకి జైలు తప్పేట్లు లేదు. ఎరిక్సన్ బకాయిల చెల్లింపుల వ్యవహారంలో నిధుల సమీకరణకు అనిల్ కష్టాలు కొనసాగుతున్నాయి. తమ ఖాతాల్లో ఉన్న ఆదాయం పన్ను (ఐటీ) రిఫండ్స్ సొమ్మును విడుదల చేయాలన్న ఆర్‌కామ్ పిటిషన్‌పై ఆదేశాలను నేషనల్ కంపెనీ లా అప్పిలెట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్ఏటీ) నిలుపుదలలో పెట్టింది. ఆర్‌కామ్‌కు రుణాలిచ్చిన బ్యాంకర్లు ఇందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇరు వర్గాల వాదనలు విన్న చైర్‌పర్సన్ ఎస్‌జే ముఖోపాధ్యాయ్ నేత ృత్వంలోని ఎన్‌సీఎల్ఏటీ ధర్మాసనం.. బుధవారం తమ ఆదేశాన్ని రిజర్వ్‌లో పెట్టింది.

దీంతో ఎరిక్సన్ బకాయిల చెల్లింపుల వ్యవహారంలో ఉత్కంఠకు తెరపడకుండా పోయింది. కాగా, ఎరిక్సన్‌కు రూ. 550 కోట్ల బకాయిలను నాలుగు వారాల్లో చెల్లించాలని గత నెల సుప్రీం కోర్టు ఆర్‌కామ్‌ను ఆదేశించిన విషయం తెలిసిందే. లేనిపక్షంలో జైలుశిక్ష తప్పదని అనిల్ అంబానీని హెచ్చరించిన సంగతీ విదితమే. అయితే ఇప్పటికే రూ.118 కోట్లు చెల్లించినందున, మిగతా మొత్తాన్నివ్వాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. దీంతో తమ ఖాతాల్లో ఉన్న ఐటీ రిఫండ్స్ సొమ్మును బకాయిల చెల్లింపునకు వినియోగించుకోవాలని ఆర్‌కామ్ భావించింది. కానీ సంస్థ దివాలా ప్రక్రియలో ఉన్నందున ఎన్‌సీఎల్ఏటీని ఆశ్రయించింది. ఆర్‌కామ్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, రుణదాతల తరఫున మరో సీనియర్ న్యాయవాది నీరజ్ కిషన్ కౌల్ వాదిస్తున్నారు.

**ఆర్‌కామ్ తాకట్టు షేర్ల అమ్మకం**

ఆర్‌కామ్ తాకట్టు పెట్టిన 12 కోట్ల షేర్లను బుధవారం బ్యాంకర్లు అమ్మేశారు. ఈ మొత్తం సంస్థలోని 4.34 శాతం ప్రమోటర్ల వాటాకు సమానం. అమ్మిన షేర్లు అనిల్, ఆయన కుటుంబ సభ్యులు, ఇతర ఆర్‌కామ్ గ్రూప్ సంస్థలవని బ్యాంకులు తెలిపాయి.



# ‘ఆర్‌ఆర్‌ఆర్’కు సీక్వెల్ తీస్తారా?

## చిత్రభాను




‘ఆర్‌ఆర్‌ఆర్’ సినిమాను చూసిన తర్వాత అల్లూరి సీతారామరాజు పాత్రలో రామ్‌చరణ్ ప్రేక్షకులకు ఎంత నచ్చుతాడో.. కొమురం భీం పాత్రలో ఎన్టీఆర్ కూడా అంతే స్థాయిలో నచ్చుతాడని రాజమౌళి అన్నారు. వారి పాత్రలను బట్టి సన్నివేశాలు ఉంటాయి తప్ప.. ఒకరికి ఎక్కువ.. ఒకరికి తక్కువ ఉండవని చెప్పుకొచ్చారు. ఆయన దర్శకత్వంలో ఎన్టీఆర్-రామ్‌చరణ్ కథానాయకులుగా నటిస్తున్న చిత్రం ‘ఆర్‌ఆర్‌ఆర్’. ఆలియాభట్, డైసీ, అజయ్‌దేవ్‌గణ్, సముద్రఖని తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ నేపథ్యంలో ‘ఆర్‌ఆర్‌ఆర్’కు సంబంధించిన విశేషాలను ఎన్టీఆర్, రామ్‌చరణ్, నిర్మాత దానయ్యలతో కలిసి రాజమౌళి విలేకరులకు వెల్లడించారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు చిత్ర బ ృందం సమాధానం ఇచ్చింది.

కొమురం భీం, అల్లూరి సీతారామరాజులు బ్రహ్మచారులు కదా! ఇందులో ఇద్దరు కథనాయికలను పెట్టారు?

రాజమౌళి: చరిత్ర చూసుకుంటే కొమురం భీంకు ఇద్దరు భార్యలు. అల్లూరికి చిన్నప్పటి నుంచి మరదలు సీతతో ప్రేమ ఉంది. కానీ, పెళ్లి జరగలేదు. నేను తెలిసిన కథ చెప్పడంలేదు. తెలీని కథ చెబుతున్నాను

ఇది ఫిక్షనల్ స్టోరీనా? నిజమైన స్టోరీనా?

రాజమౌళి: ఇది ఫిక్షనల్ కథ కానీ, రియల్ పాత్రలపై ఉంటుంది. ఇంతవరకూ ఈ కథను ఎవరూ చెప్పలేదు.

ఆంధ్రా, తెలంగాణ, ఉత్తర భారతం అన్ని ప్రాంతాలను కలిపేసినట్లు ఉన్నారు?

రాజమౌళి: తెలంగాణ, ఆంధ్రా నుంచి వచ్చిన ఇద్దరు ఉద్యమ వీరుల స్నేహం కొత్తగా అనిపించింది. అందుకే అన్ని తెలుగు ప్రాంతాలను ఈ సినిమాతో కలిపి తీస్తున్నాను.

ఈ చిత్రం స్వాతంత్ర్యోద్యమానికి ముందు జరిగే కథతోనే ఉంటుందా? ప్రస్తుత జనరేషన్‌కు లింక్ ఉంటుందా?

రాజమౌళి: ఈ చిత్రం మొత్తం స్వాతంత్ర్యోద్యమానికి ముందే జరిగిన కథతో ఉంటుంది. ప్రస్తుతానికి ఎలాంటి సంబంధం ఉండదు.

మరో దర్శకుడు ఈ కథతో వస్తే చేసేవాళ్లా?

ఎన్టీఆర్: మరోదర్శకుడితో అయితే అది భవిష్యత్తు గురించి. రాజమౌళి కాబట్టి ఇది జరిగింది. భవిష్యత్తులో మరేదైనా కథతో మమ్మల్ని సంప్రదిస్తే, జరుగుతుందో లేదో చెప్పలేను కానీ. ఇది మాత్రం జక్కన్న వల్లే జరిగింది. మరో విషయం ఏంటంటే.. ఇది నాకు జక్కన్నకు ఉన్న స్నేహంతో సాధ్యమైంది.

‘బాహుబలి’తో మీ పేరు మార్మోగిపోయింది. ఆ సినిమా తర్వాత మళ్లీ తెలుగు హీరోలతోనే చేయడానికి కారణం ఏంటి?

రాజమౌళి: ఇద్దరు తెలుగు వీరుల గురించి కథ చెబుతున్నప్పుడు తెలుగువారితోనే చేయాలి. ‘బాహుబలి’ పాన్ ఇండియా సినిమా. కాబట్టి కథను బలమైన ఎమోషన్స్‌తో చేస్తే యాక్టర్ ఎక్కడి నుంచి వచ్చారన్నది అంత ముఖ్యం కాదు.

చరణ్, తారక్‌ల పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఏదైనా గిఫ్ట్ ఆశించవచ్చా?

రాజమౌళి: సినిమా విడుదల తేదీ జులై 30, 2020. చాలా సమయం ఉంది. ఇప్పుడే విడుదల చేయడం చాలా తొందర అవుతుంది.

‘బాహుబలి’ తర్వాత ఎలాంటి సినిమా చేయాలన్న డైలామాలో ఎప్పుడైనా ఉన్నారా? ఈ కథనే ఎంచుకోవడానికి కారణం ఏంటి? స్వాతంత్ర్య కాలం నాటి కథతో వివాదాలు రావని అనుకుంటున్నారా?

రాజమౌళి: ప్రతి సినిమాను నేను నా మొదటి సినిమా అనుకుని చేస్తా. పాత సినిమాల ప్రభావం ఉంటుంది. ప్రేక్షకులకు అంచనాలను పరిగణనలోకి తీసుకుంటాను, కానీ, అది నా నిర్ణయంపై ఎలాంటి ప్రభావాన్ని చూపదు. ఏ సినిమా తీసినా వివాదం సాధారణం. ‘బాహుబలి’కే వచ్చాయి. దాని గురించి భయమేమీ లేదు.

అల్లూరి సీతారామరాజు తీసినప్పుడు కూడా క ృష్ణకు ఇబ్బందులు ఎదురయ్యాయి. మరి మీరు ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?

రాజమౌళి: మామూలుగా మన హీరోలనే సూపర్ హ్యూమన్ లెవల్లో నిలబెట్టి తీస్తా. మరి ఇద్దరు రియల్ హీరోలను ఏ స్థాయిలో నిలబెడతానో ఆలోచించుకోండి. అల్లూరి సీతారామరాజును క ృష్ణ తీస్తున్నప్పుడు వివాదం వచ్చింది. కానీ తీయడం మానేసారా? అన్నమయ్య తీసినప్పుడు వివాదం వచ్చింది మానేయాలా? లేదు కదా.. వివాదాలు ఉంటాయని అద్భుతమైన స్టోరీని తీయడం మానకూడదు.

మల్టీస్టారర్ సినిమా విషయంలో ఎదురయ్యే ఇబ్బందులను మీరు ఎలా అధిగమిస్తారు.

రాజమౌళి: ఇద్దరు టాప్ స్టార్‌డమ్ ఉన్న హీరోలను పక్కన పెట్టినప్పుడు ఫ్యాన్స్ గొడవ పడతారని చెప్పి అన్ని సన్నివేశాలను పంచుకుంటూ వెళ్తే అక్కడ కథ ఏమీ ఉండదు. ఆడియన్స్ థియేటర్‌కు వచ్చి తెరపై తారక్, చరణ్‌లను పది నిమిషాలు చూసిన వారిని మర్చిపోయి వారి పాత్రలను గుర్తుంచుకునే స్క్రీన్‌ప్లే మన దగ్గర ఉందని నమ్మిన తర్వాత ఈ సినిమాను సెట్స్‌పైకి తీసుకెళ్లాం. అదే సమయంలో బ్యాలెన్స్ ఉండాలి. అది ప్రేక్షకుల హ ృదయాలను హత్తుకునేలా ఉండాలి. సినిమా అయిపోయిన తర్వాత కొమురం భీం పాత్రలో తారక్ ఎంత నచ్చుతాడో.. అల్లూరి సీతారామరాజు పాత్రలో చరణ్ కూడా అంతే నచ్చుతాడు.

ప్రతినాయకులుగా ఎవరు ఉంటారు?

రాజమౌళి: ఇందులో అలియా భట్, డైసీ, సముద్రఖని, అజయ్‌దేవగణ్ ఇలా చాలా పాత్రలు ఉంటాయి. కథ పూర్తయ్యే సరికి వీళ్లిద్దరే హీరోలు.. వీళ్లే విలన్లు.. అన్ని పాత్రలు ఈ ఇద్దరి పాత్రలను సపోర్ట్ చేస్తాయి.

1920లో జరిగిన కథ అని అన్నారు కదా! సరిగ్గా వందేళ్ల తర్వాత ఆ కథతో సినిమా విడుదల కావడం ఎలా అనిపిస్తోంది?

రాజమౌళి: మీరు చెప్పేవరకూ ఆ ఆలోచన లేదు(నవ్వులు) కథ 1921-22 ప్రాంతంలో జరిగింది. కానీ విడుదల మాత్రం 2020లోనే ఉంటుంది. అది మాత్రం గ్యారెంటీ

తెలియని చరిత్ర చెబుతున్నామన్నారు. ఏదైనా పరిశోధన జరుగుతోందా?

రాజమౌళి: సినిమా ప్రారంభానికి ముందే వాళ్లిద్దరి గురించి అందుబాటులో ఉన్న సమాచారం వరకూ పూర్తిగా చదివాం. ధ్రువీకరిస్తూ రాసిన వాటిల్లో చాలా తక్కువ సమాచారం మాత్రమే దొరికింది. అలా లేకపోవడం నేను స్వేచ్ఛ తీసుకున్నట్లు అయింది. సినిమాలోని అన్ని పాత్రలు చాలా విభిన్నంగా ఉంటాయి.

మొత్తం బడ్జెట్ ఎంత?

దానయ్య: రూ.350, రూ.400 కోట్ల బడ్జెట్‌తో సినిమా తీస్తున్నాం.

మీ ప్రతి సినిమాలో ఏదో ఒక సన్నివేశం ‘ఇలా కాపీ చేశారు’ అని ట్రెండ్ అవుతూ ఉంటాయి. మరి సినిమాతో ఆ ప్రచారానికి చెక్ పెడతారా?

రాజమౌళి: రాకపోతే ఆశ్చర్యపోవాలి. ఎక్కడో వెతికి దీనికి ముడిపెడతారు. ఇదంతా చిత్రీకరణలో భాగం. నేను వాటిని అస్సలు పట్టించుకోను

తెలుగు ప్రాంతానికి చెందిన ఇద్దరు పోరాట యోధుల కథ ఇది! ఇతర ప్రాంతాల వారికి ఇది నచ్చుతుంది అని మీరు అనుకుంటున్నారా?

రాజమౌళి: వారి గురించి తెలీకపోతే ఇప్పుడు తెలుసుకుంటారని ఆశ. అందరికీ వారి గురించి తెలియాలి. గొప్ప వీరులు కాబట్టి గూగుల్ చేస్తే నేను చాలా సంతోషంగా ఫీలవుతాను. మరో విషయం ఏంటంటే.. కథలో ఉన్న పాత్రల బలంపై సినిమా ఉంటుంది కానీ వారు ఎంత గొప్పవారు అని మాత్రం చెప్పడం లేదు.

‘బాహుబలి’లో ఇద్దరు బలమైన మహిళా పాత్రలు ఉన్నాయి? మరి ఇందులో కూడా ఇద్దరు హీరోయిన్లు ఉన్నారు వాళ్ల పాత్రల గురించి?

రాజమౌళి: నేను సినిమా తీస్తే కథానాయికలు ప్రాధాన్యత ఉందా? లేదా? వంటివి పట్టించుకోను. కానీ, అవి ఆడియన్స్‌పై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది మాత్రమే చూస్తాను. ఆలియాకు ఇందులో మంచి పాత్ర లభించింది. ఆమె ద్వారానే సినిమా కీలక మలుపు తిరుగుతుంది.

సినిమాకు కన్‌క్లూజన్ ఇస్తారా? లేక సీక్వెల్ తీస్తారా?

రాజమౌళి: నా కథలో అల్లూరి, కొమరం భీం ఎలా పోరాడారు? అన్న విషయం ఆధారంగా ఉండదు. వారు పోరాడటానికి వెళ్లకముందు ఏం జరిగింది? అన్నది మాత్రమే మీరు చూడబోతున్నారు.

ఈ కాన్సెప్ట్ మీదా? నాన్నగారిదా?

రాజమౌళి: ఐడియా నాదే. చాలా ఏళ్ల క్రితం ‘మోటర్‌సైకిల్ డైరీ’ అనే సినిమా చూశాను. సినిమా చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఒక వ్యక్తి గురించి సాగే ఈ సినిమాలో చివర్లో ఆయన ఎవరో కాదు చెగువెరా అని తెలుస్తుంది. అంత అద్భుతమైన కథ అది. ఆ సినిమా చూసే నాకు ఈ కాన్సెప్ట్ తట్టింది. మనం కూడా ఇలాంటి చేస్తే ఎలా ఉంటుంది? అనిపించింది.

2020 వరకు తారక్, చరణ్ డేట్స్ లాక్ చేశారు. ఇది ఎంత వరకు కరెక్ట్ అంటారు?

రాజమౌళి: అదేమన్నా తప్పా అండీ.. ఈ సినిమా చేయడానికి చాలా రోజులు పడుతుంది కాబట్టి మేం వర్కర్లకు మరింత పని కల్పిస్తున్నట్లు అవుతుంది.

చరణ్: ఈ మధ్యకాలంలో ఏ సినిమా చేసినా కూడా ఏడాదిలోగా పూర్తికావడంలేదు. రాజమౌళి సినిమాలను ఎంత ఆలస్యం చేసినా ఆయనతో కలిసి పనిచేసేవారికి ఒకేసారి పది సినిమాలు చేసినంత ఆనందం ఉంటుంది. లాభాలు కూడా అదే స్థాయిలో ఉంటాయి.

తారక్: మాకు డేట్స్ విషయంలో కంగారేం లేదు. ఇంకా చెప్పాలంటే జక్కన్నతో ఎన్ని రోజుల సినిమా తీస్తే అంత నేర్చుకుంటాం. దీనిని మేం హాలిడే అనుకుంటున్నాం.

‘మగధీర’ తర్వాత చరణ్ హిస్టారికల్ ఫాంటసీ నేపథ్యం ఉన్న సినిమా చేయలేదు. తారక్ కూడా ‘యమదొంగ’ తర్వాత అలాంటి సినిమా చేయలేదు..(ప్రశ్న పూర్తయ్యేలోపే తారక్ అందుకుని..)

తారక్: ‘శక్తి’ సినిమా మర్చిపోయారా.. మీరు మర్చిపోయినా నేను మాత్రం మర్చిపోలేను.

మీ సినిమాల్లో ఏవన్నా కత్తిసాములు, గుర్రపుస్వారీలు ఉంటే ముందు మీరు నేర్చుకుంటారు. ఈ సినిమా కోసం మీరేం నేర్చుకున్నారు?

రాజమౌళి: అదంతా ఒకప్పుడండీ.. ఇప్పుడేమీ అవడంలేదు.

‘బాహుబలి’ అన్ని భాషల్లో విడుదలై రూ.2000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. మరి ‘ఆర్ ఆర్ ఆర్’ ఏ రేంజ్‌లో రాబడుతుంది అనుకుంటున్నారు?

రాజమౌళి: మన స్థాయి రూ.10వేల కోట్లు ఉంటుందండీ.. ఆశకు హద్దులేదు. ముందైతే ఎంత ఖర్చుపెట్టామో అంత వస్తే చాలన్న భయముంటుంది. ఇక కలెక్షన్లు మనం పెట్టిన బడ్జెట్‌కు, ఊహించిన దానికి మధ్య ఉంటుంది. అది సినిమా పూర్తయి విడుదలైతే కానీ ఓ అంచనాకు రాలేం.

ఈ సినిమా ద్వారా ప్రేక్షకులపై మంచి ప్రభావం చూపాలని మీరు చెప్పారు? ఎలాంటి ప్రభావమో తెలుసుకోవచ్చా?

తారక్: ఆర్ ఆర్ ఆర్ ద్వారా తెలుగు వీరుల గురించి యావత్ భారతదేశానికి తెలుస్తుంది.

‘మహాభారతం’ తీస్తానన్నారు? ఎప్పుడు మొదలవుతుంది?

రాజమౌళి: మొదలుపెడతానని నేనెక్కడా చెప్పలేదు. నా డ్రీమ్ ప్రాజెక్ట్ అని చెప్పా. జనాలేమో అది నా తర్వాతి చిత్రమనుకుంటున్నారు. అయితే, అదే నా చిట్ట చివరి చిత్రం కావొచ్చు. ‘బాహుబలి’కి సంబంధించిన వెబ్‌సిరీస్ చిత్రీకరణ జరుగుతోంది.

# 'స్పీడ్' పెంచిన అవంతి

- ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి
- ఆర్‌హెచ్ కాలనీలో ఇళ్ల సమస్య తీరుస్తా
- వైఎస్సార్ సీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాస్



మధురవాడః రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో వైసీపీ అభ్యర్థి అవంతి ప్రచారంలో దూసుకుపోతున్నారు. మహా విశాఖ నాల్గోవ వార్డ్ పరిధి గురువారం గాయత్రి నగర్ కాలనీలో పర్యటించి స్థానికులతో మమేకమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆటో కార్మికులతో కలిసి ఆటో నడుపుతూ పీఎంపాలెం చివరి బస్టాప్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న అయన మాట్లాడుతూ ఆటో కార్మికులకు వైకాపా అండగా ఉంటుందని, రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలి అని కోరారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆటో కార్మికులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆర్ ఎచ్ కాలనీలో ఏళ్ళ తరబడి పరిష్కారం కానీ ఇళ్ల సమస్యను తాను ఎమ్మెల్యే అవగానే వాటి పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో 4 ,5 వార్డుల అధ్యక్షులు బొట్టా అప్పల రాజు, పాతిన శ్రీను, గాదె రోశిరెడ్డి, పాతిన ఎల్లాజీ, జే ఎస్ రెడ్డి, నాయకులూ, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాజకీయాల్లో ఉన్నంత వరకు
# చంద్రబాబుతోనే

- పార్టీ మారడం వార్తలో నిజంలేదు
- వైకాపా నిత్యం మైండ్‌గేమ్ ఆడుతోంది
- మీడియా మిత్రులూ వైకాపా ట్రాప్‌లో పడొద్దు

**మంత్రి గంటా శ్రీనివాసరావు**



అమరావతి: రూ.17 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో నవ్యాంధ్ర ప్రస్థానం ప్రారంభమైందని.. ఈ ఐదేళ్లలో ఎదురైన ప్రతి సంక్షోభాన్నీ సీఎం చంద్రబాబు ఒక సవాలుగా స్వీకరించారని మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. రూపాయి చెల్లించకుండా రాజధాని కోసం 33 వేల ఎకరాలు సేకరించిన గొప్ప నేత అని కొనియాడారు. ఉండవల్లిలోని సీఎం నివాసంలో మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా తెదేపాలో చేరిక సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గంటా మాట్లాడారు. త్వరలో జరగబోయే ఎన్నికలు అవినీతికి, అనుభవానికి మధ్యేనని చెప్పారు. తాను పార్టీ మారుతున్నానంటూ వెలువడుతున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదన్నారు. వైకాపా నిత్యం మైండ్‌గేమ్ ఆడుతోందని ఆరోపించారు. ఒక నీతి, నియమం, విలువల్లేకుండా దిగజారుడు రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. తాను జగన్‌తో భేటీ అయినట్లు.. ముహూర్తం కూడా ఖరారైనట్లు వార్తలు ప్రసారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా ప్రతినిధులు వైకాపా ట్రాప్‌లో పడొద్దని.. ఏదైనా అనుమానం వస్తే తనను సంప్రదిస్తే సమాధానం చెబుతానన్నారు. రాజకీయాల్లో ఉన్నంత వరకు చంద్రబాబు నాయకత్వంలోనే పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ఇప్పటికే చాలాసార్లు చెప్పానని.. ఒకవేళ అలాంటి పరిస్థితే వస్తే రాజకీయాల నుంచి వైదొలుగుతానని గంటా అన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పగడ్బందీ ఏర్పాట్లు

## ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి కె. బాలాత్రిపుర సుందరి



భీమునిపట్నం : ఈసారి ఓటు వేయడం చాలా సులభంగా ఉంటుందనీ, ఓటు వేయడంలో ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి కె.బాలాత్రిపుర సుందరి అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు పగడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని ఎక్కడా ఎటువంటి లోటు పాట్లు జరగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని, అలాగే కొత్త ఓట్లు నమోదు మరియు తొలగిన ఓట్లు చేర్చే ప్రక్రియ కూడా వేగవంతం గా చేస్తున్నామని, నేటికి సుమారు నలభై వేల అప్లికేషన్లు చేర్పులు మరియు మార్పులు కొరకు రాగా, తొంబై శాతం వరకు నమోదు చేశామని తెలిపారు. అంతే కాకుండా పోలింగ్ బూత్ లలో కూడా ఓటర్లకు మంచినీరు, టాయిలెట్స్ ఏర్పాట్లను చేస్తున్నామని గతంలో జరిగిన ఎన్నికలకు ఈసారి జరగబోయే ఎన్నికలకు తేడాను వివరిస్తూ గతంలో ఓటరుకు తాను వేసిన ఓటు తాను నిర్ణయించుకున్న అభ్యర్థికి వోట్ వేసానో లేదో అనుమానం ఉండేదని ఇప్పుడు వి.వి. ప్యాడ్ ల ద్వారా తాను వేసిన ఓటును పరిశీలించుకోవచ్చని చెప్పారు. పోలింగ్ బూతులు వచ్చిన వారికి అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు.అదే విధంగా భీమిలి నూకాలమ్మ ఉత్సవాలు మారువారం ఆ రోజు గుడికి ఎక్కవుగా భక్తులు వస్తారని విలేఖరులు అడిగినప్పుడు పోలింగ్ బూత్ కు 100 మీటర్ల దూరంలో ఉంటే పర్వాలేదని అన్నారు. లేదంటే అక్కడ పోలీసు బందోబస్త్ ఎక్కవుగా పెడతామని తెలిపారు.

ప్రతీ వ్యక్తి ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. గత ఎన్నికల కన్నా అధికంగా ఏర్పాటు చేయడం ద్వారా ఓటర్లు సులభతరంగా తమ ఓటు హక్కును వినియోగించుకోగలరని అంతే కాకుండా ప్రతి ఒక్కరూ భాధ్యతతో తమ ఓట్లు ఓటర్ల జాబితాలో పరిశీలించుకోవాలని లేనట్లయితే వెంటనే నమోదుచేసుకోవాలని కోరారు.ఓటు కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు శుక్రవారం రేపే అని తెలిపారు.

# 'త్వరలో రాజన్న రాజ్యం వస్తుంది'

## ప్రముఖ సినీ నటుడు అలీ



నెల్లూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అంటే తనకు చాలా ఇష్టమని వైఎస్సార్‌సీపీ నాయకుడు, ప్రముఖ సినీ నటుడు అలీ తెలిపారు. గురువారం ఆర్‌ఎస్‌ఆర్ కల్యాణ మండపంలో జరిగిన కావలి నియోజకవర్గ ముస్లింల ఆత్మీయ సమ్మేళనంలో అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎందరో పేదలను పార్టీలకు అతీతంగా వైఎస్సార్ ఆదుకున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇస్తే తప్పరని తెలిపారు. రాష్ట్రానికి జగన్ రావాలి- జగన్ కావాలి అని వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్ జగన్ అవసరం ఎంతో ఉందన్నారు. భగవంతుడు ఉన్నాడని.. మంచి రోజులు వస్తాయని అన్నారు. త్వరలోనే రాజన్న రాజ్యం వస్తుందని తెలిపిన ఆయన.. ఈ ఎన్నికల్లో వైఎస్ జగన్‌ను గెలిపించి సీఎంను చేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు

## అభినందన్‌కు పూర్తయిన
# డీబ్రీఫింగ్ సెషన్



న్యూఢిల్లీ : పాక్ చెర నుంచి విడుదలైన భారత వాయుసేన వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్‌కు డీబ్రీఫింగ్ సెషన్ (తీవ్రమైన ఒత్తిడికి గురైన సైనికుడికి నిర్వహించే వైద్య పరీక్షలు. వీటిలో ముఖ్యంగా సైనికుడి మానసిక పరిస్థితులను విశ్లేషిస్తారు.) పూర్తయింది. కొంతకాలం పాటు అభినందన్ విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఆర్మీ ఆసుపత్రిలో నిపుణులైన వైద్యుల బృందం ఆధ్వర్యంలో ఆయనకు గత కొద్దికాలంగా వైద్యపరీక్షలు జరుగుతున్న విషయం తెలిసిందే.

కొద్దిరోజుల క్రితం సర్జికల్ స్ట్రైక్స్‌తో ఉలిక్కిపడ్డ పాకిస్తాన్ భారత్‌పై వైమానిక దాడులకు దిగింది. పాక్‌కు చెందిన ఎఫ్-16 యుద్ధవిమానాలు నియంత్రణ రేఖ (ఎల్వోసీ) దాటి భారత గగనతలంలోకి ప్రవేశించగా.. అభినందన్ వర్ధమాన్ ఆర్-73 అనే మిస్సైల్ ప్రయోగించి ఓ యుద్ధవిమానాన్ని కూల్చేశారు. అదే సమయంలో అభినందన్ విమానం కూడా ప్రత్యర్థి దాడిలో నేలకూలింది. దాంతో ఆయన ప్యారాచూట్ సాయంతో పాక్ భూభాగంలో దిగాల్సి వచ్చింది. అప్పుడు కొందరు పాకిస్తాన్ ప్రజలు ఆయనపై దాడి చేశారు. ఈ దాడిలో అభినందన్ ప్రక్కటెముకతో పాటు పలుచోట్ల గాయాలయ్యాయి. కొద్ది సేపటి తర్వాత పాక్ ఆర్మీ ఆయన్ని వారినుంచి రక్షించి యుద్ధ ఖైదీగా వెంట తీసుకెళ్లింది. అలా పాకిస్తాన్ ఆర్మీ చెరలో 60 గంటల పాటు ఉన్న అభినందన్ ఆ తర్వాత భారత్‌కు తిరిగొచ్చారు.

# ఎవరూ ప్రపంచకప్ ఆడొద్దనుకోరు : విరాట్

## ఐపీఎల్‌లో పనిభారంపై ఆటగాళ్లదే బాధ్యత



దిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో భారత ఆటగాళ్లు తమ పనిభారాన్ని తెలివిగా సమీక్షించుకోవాలని సారథి విరాట్ కోహ్లీ సూచించాడు. ఐసీసీ ప్రపంచకప్‌నకు దృఢంగా, తాజాగా ఉండాల్సిన బాధ్యత వారిదేనని పేర్కొన్నాడు. మార్చి 23 నుంచి ఐపీఎల్ కొత్త సీజన్ ఆరంభం కానుండగా మే 30 ప్రపంచకప్ మొదలవుతుంది. రెండు టోర్నీల మధ్య వ్యవధి కేవలం 10 రోజులే ఉండటం గమనార్హం.

ఆటగాళ్ల పనిభారాన్ని పర్యవేక్షించాలి. వారికి తగిన విశ్రాంతి అవసరం. ప్రపంచకప్ నాలుగేళ్లకు ఒకసారి వస్తుంది. ఐపీఎల్ ఏటా ఆడుకోవచ్చు. ఐపీఎల్‌కు ఆడొద్దనడం లేదు. తెలివిగా ప్రవర్తించాలని అడుగుతున్నాం. సమతూకంగా పనిచేస్తూ తెలివిగా నిర్ణయాలు తీసుకోండి. పనిభారం బాధ్యత ఆటగాళ్లపైనే ఉంది. ఎవ్వరూ ఇది చేయండి అది చేయండని ఒత్తిడి చేయరు. ఎవరూ ప్రపంచకప్‌ను ఆడొద్దనుకోరు.

జట్టుకున్న సమతూకాన్ని దెబ్బతీయాలనుకోరు. సిరీస్ చేజారడంతో ఎవరూ భయపడడం లేదు. సహాయక సిబ్బంది సైతం బాధపడడం లేదు. చివరి మూడు మ్యాచ్‌ల్లో మార్పులు చేయాలనుకున్నప్పుడు ఏం జరుగుతుందో మాకు తెలుసు. ప్రపంచకప్ జట్టులో కేవలం ఒక మార్పే ఉంటుంది అని విరాట్ పేర్కొన్నాడు.

# అనంతపురం జిల్లాలో రూ. 32లక్షలు పట్టివేత

## రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు సోదాలు

అనంతపురం: జిల్లాలోని ఆయా ఏరియాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా రూ. 32 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలోని గుంతకల్లు సబ్ డివిజన్ పరిధిలోని విడపనకల్లు, గుంతకల్లు పోలీసు స్టేషన్‌ల పరిధిలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా వాహనాల్లో తరలుతున్న రూ. 32 లక్షలను పోలీసులు పట్టుకున్నారు. కాగా.. రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు వాహనాల తనిఖీ చేపడుతున్న సంగతి తెలిసిందే.

# జాతీయ స్థాయిలో
# ఎటివి ఛాంపియన్ షిప్‌కు గీతం బృందం

## టీమ్ గ్రావిటీ పేరిట వాహనం తయారీ



సాగర్‌నగర్: ఆటోస్పోర్ట్స్ ఇండియా ఈ నెలలో గోవాలో నిర్వహించనున్న జాతీయ స్థాయి ఆల్ టెర్రైన్ వెహికిల్ (ఎటివి) ఛాంపియన్‌షిప్ పోటీలలో "టీమ్ గ్రావిటీ" పేరిట గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థి బృందం పాల్గోనుంది. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు దాదాపు రూ. 7లక్షల రూపాయలు వెచ్చించి స్వయంగా రూపొందించుకున్న వాహనంతో జాతీయ స్థాయి పోటీలలో పాల్గోనున్నారు. గీతం ఆటోమోటివ్ క్లబ్ సభ్యులుగా ఉన్న విద్యార్థులు టి.కవార్, బార్గవ్ రామ్, జీవిన్ సందీప్, బి.రవితేజ, కె.శశాంక్, టీమ్‌గ్రావిటీ పేరుతో ఎలాంటి భూప్రాంతాలలో అయినా ఎత్తు, పల్లాలు, రాళ్ళుపై సులువుగా ప్రయాణించే వాహనాన్ని రూపొందించారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆద్వర్యంలో ఇటీవల అమరావతిలో జరిగిన "ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్స్" పోటీలలో పాల్గోన్న అనుభవంతో గోవాలో జరిగే పోటీలలో హజరవుతున్నట్లు టీమ్ గ్రావిటి కెప్టెన్ భార్గవ్ రామ్ తెలిపారు. స్వయంగా వాహన విడిభాగాలను ఎంపిక చేసుకుని ఇంజన్ సహ చిన్న యంత్ర పరికరాలను సహితం బిగించడం, ఎప్పటికప్పుడు లోపాలను పరిశీలించి వెల్డింగ్ పనులను సహితం నిర్వహించడం ద్వారా వాహన తయారీలపై తమ బృందానికి పూర్తి అవగాహన ఏర్పడిందన్నారు.

కాగా టీమ్ గ్రావిటి బృందం చాంపియన్ షిప్ సాధించగలదన్న ఆశాభావాన్ని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎస్.నారాయణరావు వ్యక్తం చేశారు.

# సత్తెనపల్లి నుంచే మళ్లీ పోటీ

## శాసనసభాపతి కోడెల శివప్రసాద రావు

గుంటూరు: గుంటూరు జిల్లా సత్తెనపల్లి నుంచి రెండోసారి పోటీకి దిగుతున్నానని శాసనసభాపతి కోడెల శివప్రసాద రావు ప్రకటించారు. మార్చి 22వ తేదీన నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు గురువారం విలేకర్లతో మాట్లాడారు. పార్టీలో అభిప్రాయ భేదాలను సరిచేసుకుంటామని చెప్పారు. తన కుటుంబ సభ్యుల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ ఉండదని హామీ ఇస్తున్నానని తెలిపారు. సత్తెనపల్లిలో 15వేల ఓట్ల మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.

## హైదరాబాద్‌లో స్వైన్ ఫ్లూ పంజా..
# ఇద్దరు మృతి

హైదరాబాద్ : మండు వేసవిలోనూ స్వైన్ ఫ్లూ పంజా విసురుతోంది. గురువారం స్వైన్ ఫ్లూతో బాధపడుతూ ఇద్దరు మృతి చెందారు. వివరాల్లోకి వెళితే.. మార్చి 1న 24ఏళ్ల ఓ యువతి, 6వ తేదీన 80ఏళ్ల వృద్ధురాలు స్వైన్ ఫ్లూ లక్షణాలతో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చేరారు.

అయితే వీరు అంతకుముందు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఆరోగ్యం కుదుటపడకపోవటంతో గాంధీ ఆసుపత్రిని ఆశ్రయించారు. గాంధీలో చికిత్సపొందుతూ వ్యాధి తీవ్రమవటంతో ఈ గురువారం ఇద్దరూ మృతిచెందారు. ఇంకా 5మంది స్వైన్ ఫ్లూ రోగులు గాంధీలో చికిత్స పొందుతున్నారు. మరో నలుగురికి కూడా స్వైన్ ఫ్లూ ఉన్నట్లు వైద్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వారికి సంబంధించిన వైద్య నివేదికలు మరో రెండు రోజుల్లో వచ్చే అవకాశం ఉంది.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com